
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 7 | ది. 1-3-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## యువతపైనే దేశ రక్షణ బాధ్యత: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** దేశ రక్షణ బాధ్యత యువతపైనే ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ రక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో డీఆర్‌డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజ్ఞాన్ వైభవ్' ప్రదర్శనలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ పాత్ర కీలకంగా ఉందన్నారు. బీడీఎల్, హెచ్ఏఎల్, మిధాని వంటి కీలక సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సైన్స్ ప్రదర్శన వల్ల విద్యార్థులు, యువతకు దేశరక్షణ పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ప్రస్తుతం యువత ఐటీ ఉద్యోగాలవైపే మొగ్గు చూపుతోందని.. సంప్రదాయ ఇంజినీరింగ్ విద్యపై కూడా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సీఎం సూచించారు.

## రూ. 3.22 లక్షల కోట్లతో
# ఏపీ వార్షిక బడ్జెట్
### -అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల



**అమరావతి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించారు.

**బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా..** నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1,228 కోట్లు,,పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు,ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు,బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు,అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు,మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు,వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు,పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు,గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు,జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు,ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు,గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు,తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు,మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు,జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు
వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు,పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు,తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు,ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు,మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు,స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు,ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు

# రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా బడ్జెట్

- బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- మే నుంచి మొదలయ్యే సూపర్ సిక్స్ పథకాలకు భారీ కేటాయింపులు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్‌గా నేటి బడ్జెట్
- 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన



**అమరావతి, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా... 8 నెలల కాలంలోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిక పథకాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించాం అన్నారు.

**రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్ :** బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూడకుండా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపులు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్... స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్య సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబులిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతాం.

**సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించాం.

**బీసీలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు :** బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీ సోదరుల సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ-3 పథకం అమలుకు రూ. 1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ. 230 కోట్లు కేటాయించాం.

**రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్ :** దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమైన విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మైనారిటీ సోదరుల కోసం రూ. 5,434 కోట్లు కేటాయించాం.

**అభివృద్ధి ఆగదు :** అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది... ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధి పనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించాం.

**ప్రతిక్షణం, ప్రతిగంటా ప్రజల కోసం :** ప్రతిక్షణం, ప్రతిగంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవసరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చింది. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025-2026 బడ్జెట్... ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ముతున్నాను. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చింది.

# మార్చి నెల చివరి నాటికి నామినేటెడ్ పదవుల భర్తీ

- మహానాడు నాటికి పార్టీ కమిటీల పూర్తి
- పక్కన తిరిగేవారిని కాదు...పార్టీ కోసం పనిచేసేవారిని రికమండ్ చేయండి
- టీడీపీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు కీలక సూచనలు చేసిన సీఎం

**అమరావతి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మార్చిలోగా నామినేటెడ్ పదవులు, మే నెలలో జరిగే మహానాడు నాటికి పార్టీ కమిటీలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నామినేటెడ్ పదవులకు ఎమ్మెల్యేలతో తిరిగే వారిని కాకుండా పార్టీ కోసం కష్టపడ్డవారిని ఎంపిక చేయాలని సూచించారు. ఆలయ కమిటీ ఛైర్మన్, ఏఎంసీలు కమిటీలు మార్చిలోపు పూర్తి చేస్తామని అన్నారు. సమర్థులకే కో-ఆపరేటివ్ అధ్యక్ష పదవులు ఇవ్వాలని, ఎమ్మెల్యేలు, ఎంపిలు నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదనలు పోర్టల్‌లో వెంటనే పెట్టాలని, మీరు ఇవ్వాల్సిన డాటా మీరు ఇవ్వకుండా పదవులు అంటే కుదరదని అన్నారు. పనిచేసిన వారికి గుర్తింపు ఇచ్చేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. ఎప్పుడూ లేని విధంగా పార్టీ సభ్యత్వాలు కూడా కోటి దాటాయన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో శుక్రవారం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం కీలక సూచనలు చేశారు. 'నేను రుణపడి ఉంది కార్యకర్తలకే. వారి ప్రాణాలు తీసినా, వేధించినా, కొట్టి కేసులు పెట్టినా పార్టీతోనే ఉన్నారు. కేడర్‌ను కాపాడుకోవడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహించండి. పంచాయతీ కమిటీలు, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలతో సమావేశం నిర్వహించాలి. కార్యకర్తలను ఎంపవర్ చేస్తే మీకు తిరుగుండదు. మనల్ని నమ్ముకున్న వారిని మనం గౌరవించాలి. టీడీపీకి బీసీలు వెన్నెముకగా ఉంటూ వస్తున్నారు. అందుకే ఎస్టీ, ఎస్సీలతో పాటు బీసీలకు కూడా ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా ఇవ్వబోతున్నాం. దీనికి రూ.2 వేల కోట్ల అదనంగా ఖర్చు అవుతుందని అధికారులు చెప్పారు...ఎంతైనా పర్వాలేదని ఈ నిర్ణయం తీసుకున్నాం.' అని సీఎం అన్నారు.



**కసరత్తు చేసి బడ్జెట్ రూపకల్పన..** ఎంతో కసరత్తు చేసి బడ్జెట్ ప్రవేశపెట్టాం. సూపర్-6 హామీల అమలకు ప్రాధాన్యం ఇచ్చాం. పెన్షన్లకే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ కార్యక్రమాలన్నీ నెలలో మొదటి తేదీన ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. త్వరలో ఎమ్మెల్యేలతో ముఖాముఖి నిర్వహిస్తా. మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలవాలి అనుకుంటే ప్రతిష్టను పెంచుకోవాలి. కేంద్రమంత్రులు కూడా నెలకు రెండుమూడు సార్లు జిల్లాలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పుడు మనం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా ప్రజల్లో చర్చించాలి. అన్నదాత, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించాం. మే నుంచి వాటిని అమలు చేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇవ్వబోతున్నాం. విధి విధానాలు తయారు చేశాక మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం కూడా అమలు చేస్తాం.

**2029 నాటికి ప్రతి ఇంటికి నీరు, గ్యాస్, ఇంటర్‌నెట్..** టీడీపీ, జనసేన, బీజేపీ సొంత అవసరాల కోసం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్ర అవసరాల కోసమే మూడు పార్టీలు కలిసి పని చేశాయి. 1998లో కూడా టీడీపీ మద్దతుతో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడు కూడా కేంద్రంలో కూడా టీడీపీ ఎంపీలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ పట్ల గౌరవం మరింత పెరిగింది. కేంద్రం కూడా రాష్ట్రానికి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కేంద్రంతో మంచి సమన్వయంతో ముందుకెళ్తున్నాం. నేను మిమ్మల్ని కోరేది ఒకటే...మంచి ఆలోచనలు చేయండి. మీ నియోజకవర్గాన్ని ఏ విధంగా బాగు చేస్తారో ప్రణాళికా పత్రం రూపొందించుకోండి. 2029 నాటికి ప్రతి ఒక్క కుటుంబానికి ఇల్లు, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పీఎం సూర్యఘర్, పైపుద్వారా గ్యాస్ సరఫరా, మరుగుదొడ్డి, ఇంటర్నెట్ అందిచాల్సి ఉంది. ప్రతి గ్రామంలో రోడ్లు, లైట్లు, చెత్త సేకరించి పోల్యూషన్ లేకుండా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే బడ్జెట్ ఇది : పవన్ కల్యాణ్

- సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు జరిపారు
- రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు తగ్గించేలా కూటమి ప్రభుత్వం చర్యలు



**వెలగపూడి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వెల్లడించారు. బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే విధంగా ఉందన్నారు. సూపర్‌సిక్స్ హామీల అమలుకు తగిన కేటాయింపులు జరిపారని పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియచేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని వివరించారు. గ్రామీణాభివృద్ధికి భారీ కేటాయింపులు ద్వారా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వివరించారు.

# సీఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి

- అభినందించిన సీఎం.. రాజధానిపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచన



**అమరావతి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్‌గా నియమితులైన వైష్ణవిని సీఎం అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించగా...యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు. రాజధానిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను, సంబంధిత అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం సూచించారు. అంబుల వైష్ణవి గతేడాది జూన్‌లో రాజధానికి రూ.25 లక్షలు, 2019కి ముందు పలుసార్లు కలిపి రూ.25 లక్షలను విరాళంగా అందించారు.

# గవర్నర్ ప్రసంగానికి ఏపీ కేబినెట్ ఆమోదం

- ఆర్థిక విధ్వంసాన్ని అధిగమించేందుకు చర్యలు
- రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడటం వైఎస్సార్సీపీ డీఎన్ఏలోనే లేదన్న మంత్రి పార్థసారథి
- దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా నెలకు 28 వేల కోట్ల రూపాయలు ఖర్చు



**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టంచేశారు. జల జీవన్ మిషన్ కింద 7,797 పనులు చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదించిందన్నారు. 9 నెలల కాలంలోనే పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. గృహ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వం యూనిట్ కాస్ట్?గా 1లక్ష80వేలు చెల్లిస్తే ప్రస్తుతం యూనిట్ కాస్ట్ ను రెండు లక్షల 50 వేలుగా నిర్ణయిస్తూ క్యాబినెట్ ఆమోదించిందన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, బీసీలకు లక్ష రూపాయలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించిందన్నారు. గత ప్రభుత్వం పేదవారికి, పెత్తందారులకు పోటీ అని ఎన్నికల ముందు చెప్పి ఎస్సీ, ఎస్టీలకు అదనంగా ఇచ్చే గృహ నిర్మాణ వ్యయాన్ని రద్దు చేసిందని మండిపడ్డారు. 1లక్ష80వేల రూపాయలలో కూడా 30 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి మిగిలిన మొత్తం కేంద్ర ప్రభుత్వం నుంచే ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించి ఇంకా రాష్ట్రంలో 5.5 లక్షల గృహాలు మొదలు కావాల్సి ఉందని వివరించారు. నిర్మాణాలు అనుకున్న విధంగా పూర్తి కాకపోవటానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం, యూనిట్ కాస్ట్ తక్కువగా ఉండటం, సిమెంటు ధరలు, అదనపు భారమేనని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షాన నిలబడటమే కాకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ పూర్తికి చర్యలు తీసుకున్నారని మంత్రి కొనియడారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇళ్ల నిర్మాణానికి సాయం అందించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 4,135 కోట్ల భారం పడనుందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు రాష్ట్రం కోసం పనిచేయటం లేదని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనకుండా ఒక నాయకుడి మెప్పుకోసం పనిచేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటిసారిగా ప్రతిపక్ష హోదా కావాలని అడగటం చూశానని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడటం వైఎస్సార్సీపీ డీఎన్ఏలోనే లేదని మంత్రి పార్థసారథి దుయ్యబట్టారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమతూకంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదవాడి ఆకలి తీర్చే విధంగా అన్న క్యాంటీన్ల ప్రారంభించిన్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నెలకు పెన్షన్లకు 28 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వివరించారు. సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పును రాష్ట్ర ప్రజలపై భారాన్ని మోపిందని మండిపడ్డారు. సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం నిధులను దారి మళ్లించిందని మంత్రి పార్థసారథి దుయ్యబట్టారు. పారిశ్రామికవేత్తల విశ్వాసాన్ని గత ప్రభుత్వం కోల్పోయిందని, కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తూ పెట్టుబడులు ఆకర్షించేలా కృషి చేస్తుందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అన్ని రంగాల్లో విశ్వసనీయతను కోల్పోయిందని ఆరోపించారు. ఢిల్లీకి లెక్కలేనన్నిసార్లు వెళ్లి ఏం సాధించారో కూడా గత పాలకులు చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు తీసుకురావడంలో సఫలీకృతమైందని తెలిపారు.

# రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించామని తెలిపారు. వరిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా పరిగణిస్తున్నామని, ఆ పంటలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో వృద్ధిరేటు 22.86 శాతంగా నమోదయిందని తెలిపారు. రాయితీపై విత్తన పంపిణీ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేస్తున్నామని చెప్పారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 120 కోట్ల విత్తన రాయితీలను తమ ప్రభుత్వంలో చెల్లించామని చెప్పారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని తెలిపారు.

# రహదారి భద్రతపై హెూండా రెండు రోజుల అవగాహన కార్యక్రమం



కాకినాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : రహదారి భద్రతపై గురు, శుక్ర వారాల్లో రెండు రోజుల కార్యక్రమాన్ని కాకినాడలో గల ప్రభుత్వ ఐటీఐ, ప్రైవేట్ ఐ టి ఐ, కేంద్రీయ విద్యాలయం, జె ఎన్ టి యు, విద్యార్థులు బోధన సిబ్బందికి హెూండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా నిర్వహించింది. రహదారి ప్రవర్తనపై విలువైన సమాచారాన్ని, సురక్షితంగా గమ్య స్తనాలు చేరుకునే విధంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఆయా కళాశాలల అధ్యాపకులు కలిసి గోడ పత్రిక ద్వారా ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. కాకినాడలో పలు ప్రదేశాల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొపాల్గొన్నారు. రహదారి భద్రతా క్విజ్‌లు,ఆటలు,హెల్మెట్ అవగాహన, రైడింగ్,ట్రెనింగ్ సెషన్‌లు నిర్వహించారు. 1900 మందికి పైగా విద్యార్థులు,బోధన సిబ్బందికి రహదారి భద్రతను పైగా చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారు. నిరంతర రహదారి భద్రతా కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో మూడు లక్షల మందికి పైగా పిల్లలు, పెద్దలకు రహదారి భద్రతపై శిక్షణ అందించినట్టు సంస్థ ప్రతినిధి ఎస్.మూర్తి తెలిపారు. హెూండా మోటార్స్ అండ్ స్కూటర్స్ ఇండియా సమాజం కోరుకునే కంపెనీగా ఉండాలనే లక్ష్యంతో,విద్యార్థులు, సంస్థలు, సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు వినూత్న పద్ధతుల్లో రహదారి భద్రతను చేరవేయాలని కృషి చేస్తోంది. దేశవ్యాప్తంగా 10 ట్రాఫిక్ శిక్షణ పార్కులు, 6 సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్ల ద్వారా ప్రతిరోజూ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 90 లక్షల మంది భారతీయులకు రహదారి భద్రత శిక్షణ అందించబడిందని తెలిపారు.

# ప్రతి విద్యార్థీ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి: బాల వేదిక కన్వీనర్:నోరీ బలరామ కృష్ణ





కాకినాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : ప్రతి విద్యార్థీ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి వి.బి.వి.ఆర్ చారటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్.ఆర్. కె.మున్సిపల్ ఉన్నత పాఠశాల, యాళ్ళవారి గరువు, మున్సిపల్ ఉన్నత పాఠశాల,శ్రీరామనగర్ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్ క్విజ్, సైన్స్ నమూనా ప్రదర్శన, వ్యాసరచన పోటీలు, పోస్టరు ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమలకు ము ఖ్య అతిథిగా విచ్చేసిన బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.డి. రబ్బానీ, యాళ్ళవారి గరువు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఎస్.ఎన్.మూర్తి, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జి.కిషోర్ కుమార్, ఎస్.కృష్ణంరాజు,ఎస్. గోవిందరాజులు, ఇమ్మాన్యుల్,బి.అర్జున్ రావు,జి.రాజబాబు పాల్గొన్నారు.పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.

# రికార్డులన్నీ సబ్మిట్ చేయండి - డీవీవో బాలాజీ



విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించి 23 ,24 తేదీలలో జరిగే సోషల్ ఆడిట్ కి సంబంధించి రికార్డులన్నీ సంపూర్ణంగా సబ్మిట్ చేయాలని డివిఓ బాలాజీ ఆదేశాలు జారీ చేశారు. సోషల్ ఆడిట్ సమయానికి పూర్తిస్థాయిలో వర్కులు పూర్తి చేయాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, స్టేట్ రిసోర్స్ పర్సన్ బి సూర్యనారాయణ, ఏపీ ఓ అనురాధ, టీ ఏ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ అమలుకు కేటాయింపులేవి....? - భిక్షమయ్య



కంచికచర్ల,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : 2023 జూలై నుండి అమలు చేయవలసిన 12వ పీఆర్సీ ఇప్పటికే 20 నెలలు ఆలస్యమైనప్పటికీ, ఈరోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్లో పీఆర్సీ, ఐ.ఆర్ అమలు కొరకు నిధుల కేటాయింపు లపై స్పష్టత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆం.ప్ర(ఎస్.టి.యు) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వేముల.భిక్షమయ్య తెలిపారు. సిపిఎస్/ జిపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. అలాగే పాఠశాల విద్యకు గత సంవత్సరం 10.15% నిధులు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో 9.86% మాత్రమే నిధులు కేటాయించారన్నారు.ఆర్థిక మంత్రి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ జీవిత కాలానికి ప్రణాళిక వేస్తే ప్రజలకు విద్య నేర్పండి అని చైనీయుల సామెతను ఉఠంకించారని,విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ దానికి తగినన్ని నిధులు బడ్జెట్లో కేటాయించ లేదన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు.

# కనుల పండుగ స్వామి వారి తెప్పోత్సవం - హంస వాహనంపై స్వామి దర్శనం



కృత్తివెన్ను,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : కృత్తివెన్ను గ్రామంలో గుడి దిబ్బ నందు కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారు గురువారం సాయంత్రం మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని కోనేరు నందు ప్రత్యేక హంస వాహనంపై తెప్పోత్సవ కార్యక్రమానికి కొలువు తీరారు. స్వామివారిని ప్రత్యేకహంస వాహనంపై కోనేటిలో అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులతో బాణ సంచాలతో శివన్నామస్మరణతో ఊరేగించారు వేలాది మంది భక్తులు ఈ విశేషమైన తెప్పోత్సవానికి బయలుదేరి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో బాణసంచా మెరుపులతో మార్మోగింది ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు ఆలయ నిర్వాహకులు మరియు వేలాది మంది భక్తులు ప్రత్యక్షంగా పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందారు

# అన్ని వర్గాలకు భరోసానిచ్చిన రాష్ట్ర బడ్జెట్..

- బందరు పోర్టుకు బడ్జెట్లో ప్రత్యేక స్థానం.....
- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్



పెడన,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికి భరోసానిచ్చే విధంగా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు బడ్జెట్లో ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధికి ముఖ్యంగా తాగునీటికి రోడ్ల అభివృద్ధికి కూడా ప్రభుత్వం 18,847 కోట్లు కేటాయించి ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని వ్యాస్ గుర్తు చేశారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధి మచిలీపట్నం పోర్టుతో పాటు భావనపాడు కృష్ణపట్నం రామయ పట్నం భోగాపురం పోర్టులకు కూటమి ప్రభుత్వం 605 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం అభినందించదగ్గ విషయం అన్నారు. కృష్ణ గోదావరి డెల్టా ప్రాజెక్టులకు 11,314 కోట్ల రూపాయలు కేటాయించి సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు వేద వ్యాస్ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలను అభినందించారు.ఈ బడ్జెట్ అమలు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కోసం సంపద సృష్టించడమే ప్రభుత్వ ధ్యేయంగా కనిపిస్తుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పిన నేపథ్యంలో ఆదిశగా అడుగులు వేస్తున్న విషయం బడ్జెట్లో స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. బడ్జెట్ రూపకల్పనకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో పాటు మంత్రివర్గ సభ్యులను బూరగడ్డ అభినందించారు.

# తెలుగు భాష అభివృద్ధికి రూ.పది కోట్లు కేటాయించడం హర్షణీయం.

- అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : తొలిసారి రాష్ట్ర బడ్జెట్లో తెలుగు భాష అభివృద్ధికి రూ.పది కోట్లు కేటాయించడం ద్వారా కూటమి ప్రభుత్వం భాషా పరిరక్షణకు కట్టుబడి ఉందన్న సంకేతం ఇచ్చినట్లయిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభిప్రాయపడ్డారు .శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై అవనిగడ్డలో మీడియాతో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. తొలిసారి రాష్ట్ర బడ్జెట్లో తెలుగు భాష అభివృద్ధికి రూ.పది కోట్లు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు నిధులు కేటాయించడం హర్షదాయకం అన్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్లో పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి వినూత్న సృజనకు నాంది పలికేందుకు దోహదపడేలా ఈ బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు.

# జ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు దోహదం చేస్తాయి-లకిరెడ్డి ప్రసాద రెడ్డి





మైలవరం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : విద్యార్థులలో శాస్త్ర ,సాంకేతిక రంగాల లో జ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు దోహదం చేస్తాయని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల లో జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను లకిరెడ్డి ప్రసాద రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించు కోవడం ద్వారా విజ్ఞానదాయక సమాజం ఏర్పడుతుందని ఆ దిశగా ఉపాధ్యాయులు తమ భోదన పద్దతులలో అటువంటి విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచన ధరణి , తార్కిక దృష్టి ఏర్పడటానికి వైద్య వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ హైస్కూల్ స్థాయిలో పిల్లలలో ఉన్న ప్రతిభ పాటవాలను వెలికి తీయడానికి , మేధాశక్తి ని పెంపొందిచుకోవడానికి అలాగే వారికి సైన్స్ యెక్క గొప్పతనాన్ని తెలియపరచడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎం ఈ ఒ -2 ఎల్.బాలు మాట్లాడుతూ ఆది మానవుల కాలం నుంచి ఆధునిక కాలం వరకు అభివృద్ధి చెందింది అంటే దానికి సైన్స్ కారణమని , సైన్స్ కత్తి వంటిదని దానికి రెండు వైపులా పదును ఉంటుందని తెలిపారు.ఈ పోటీలు 10 అంశాలలో జరిగాయని ఈ పోటీలలో మైలవరం లోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 7,8 మరియు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు 25 టీమ్ లు పాల్గొన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవ పథకం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్,ఇంచార్జి ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి , డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ .ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు. **సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో విజేతలు వీరే :** మొదటి బహుమతి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మైలవరం విద్యార్థులకు రూ.3000 లు నగదు,సర్టిఫికెట్, మెమొంటో లు అందుకోగా రెండో బహుమతి జి.కొండూరు మండలం కుంటముక్కల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు రూ 2000 ల నగదు, సర్టిఫికెట్, మెమొంటో లు, మూడో బహుమతి వివేకానంద హైస్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్ మెమెంటో లు అలాగే కన్సోలేషన్ బహుమతి కింద ఎస్.ఎస్.కె హైస్కూల్, గౌతమ్ హైస్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్ , మెమొంటో లను, పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందచేశారు.

# మీడియా అక్రిడిటేషన్ కార్డుల వ్యాలిడిటీ మరో మూడు నెలలపాటు పొడిగింపు

- జిల్లా కలెక్టరు మహేష్ కుమార్



అమలాపురం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : మీడియా అక్రిడిటేషన్ కార్డుల వ్యాలిడిటీని మరో మూడు నెలలపాటు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సమాచార,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ నుంచి జిల్లాకు సమాచారం అందిందన్నారు.ఈ నిర్ణయం మేరకు అక్రిడిటేషన్ కార్డుల వ్యాలిడిటీని మార్చి 01 నుండి మే 31 వరకు (లేదా) కొత్త కార్డులు జారీ చేయడం గాని.... ఏది ముందు జరిగితే అప్పటివరకు కార్డుల వ్యాలిడిటీని పొడిగించడం జరిగుతుందన్నారు.

# హనుమాన్ జంక్షన్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : నేషనల్ సైన్స్ డే సందర్భంగా బాపులపాడు మండల విద్యాశాఖ అధికారి శ్రీ రామ్ బాల సింగ్ ఆధ్వర్యంలో జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగంలో మండల స్థాయిలో వివిధ పోటీలు బాపులపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఆ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. దైనందిన జీవితంలో ప్లాస్టిక్ ఉపయోగించడం వలన కలిగే నష్టాలను విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి .వి. నాగేశ్వరరావు మరియు మండల సైన్స్ ఉపాధ్యాయులు డి. నాగమల్లేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కూటమి పెద్దపీట వేస్తుంది - మాజీ ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు.అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కోసం స్థానిక తేదేపా కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రూ.3.2 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని,బి.సి సంక్షేమానికి 47,456కోట్లు, ఎస్.సి సంక్షేమానికి 20,281కోట్లు, ఎస్.టి. సంక్షేమానికి 8159 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 5434 కోట్లు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం కోసం 10, 619 కోట్లు.. అన్నీ వర్గాలు వారినీ సమతుల్యం చేసుకుంటూ బడ్జెట్ లో పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.సూపర్ సిక్స్ హామీ అమలు చేసే దిశగా రైతులకు అన్నదాత సుఖీభవకు 6,300 కోట్లు, తల్లికి వందనం కోసం 9407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా కోసం 27,518 కోట్లు, దీపం 2 పథకానికి 2600 కోట్లు, ముఖ్యంగా మత్యకార భరోసాకు 450 కోట్లు పెట్టడం జరిగిందన్నారు.ఈ బడ్జెట్ ను చూస్తుంటే ప్రతీ వర్గానికి వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అండగా ఉండడం జరిగిందన్నారు.అటు ఎస్.సి.వర్గాలకు, ఇటు బి.సి. వర్గాలకు, రైతాంగానికి, పోలవరం దృష్టిలో పెట్టుకుని ఇంకా పూర్తీ అవ్వాల్సిన ప్రాజెక్టు అన్నీ పూర్తీ చేస్తాయున్నారు.చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన ఏలేరు ఆధునీకరణ ఫేస్ 2, దానికి కూడా నిధులు ఇచ్చి ప్రారంబిస్తారని ఆశిస్తూన్నామన్నారు.ఈ కార్యక్రమంలో యు.కొత్తపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్, పిబిసి డిసి చైర్మన్ అనిశెట్టి సత్యానంద రెడ్డి, నీటి సంఘం చైర్మన్ కఠారి రాజుబాబు, నెక్కల సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ కి సాంకేతికత జోడించాలి





గుంటూరు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు సైన్స్ డే ని పురస్కరించుకొని సైన్స్ విభాగా ల ( భౌతిక శాస్తం, రసాయన శాస్త్ర ) ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ పి యమ్ ప్రసాద్ (హిందూ కళాశాల ప్రిన్సిపాల్ ) మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అంటే మక్కువ పెంచుకోవాలని, మానవ జీవితంలో దాదాపు అన్ని కార్యకలాపాలు సైన్స్ పైన ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ప్రముఖ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త చంద్ర శేఖర్ వేంకట రామన్ (సర్ సి వి రామన్ ) గారి గురించి వారు సైన్స్ లో చేసిన పరిశోధనలు గురించి వారు శాస్త్రవేత్తగా ఎదిగిన తీరును తెలియచేస్తూ విద్యార్థులలో పరిశోధనాత్మక ఆలోచనలు కలిగించారు. సైన్స్ దే ని పురస్కరించుకొని విద్యార్థులకు వకృత్వం, పోస్టర్ ప్రెసెంటేషన్ వంటి పోటీలు నిర్వహించి ముఖ్య అతిధి గారి చేతులమీదుగా బహుమతులు అందించడం జరిగింది. కార్యక్రమం లో భౌతిక శాస్త్ర మరియు రసాయన శాస్త్ర విభాగాదిపతులు యమ్ రేణుక, యమ్ యల్ యన్ రాజ గోపాల్, బి జ్యోతి, వి వేణు, షేక్ సల్మా సుల్తాన్, కుమారి వై అన్నపూర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఏపీలో భరత్ అనే నేను సినిమా మోటార్ వెహికల్ చట్ట డ్రైవింగ్ ఫైన్లు



విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : నూతన మోటార్ వెహికల్ చట్ట ప్రకారం మార్చి 1వ తేదీ నుండి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారు. లైసెన్సు లేకుండా వాహనం నడిపితే 5000, హెల్మెట్ లేని డ్రైవింగ్ వెయ్యి రూపాయలు, ట్రిపుల్ రైడింగ్ 1000 రూపాయలు ప్రమాదకరమైన మొదటి డ్రైవింగ్ నేరానికి 1500, రెండవ నేరానికి పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలుస్తోంది.

# మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



మైలవరం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : స్థానిక డా లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మైలవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎస్.భానుచందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సైన్సు ఆవిష్కరణల మీద దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రతి విషయం ఎందుకు ఏమిటి ఎలా అనే శాస్త్రీయ దృకృథంతో ఆలోచించాలని, సమాజానికి పనికివచ్చే ఆవిష్కరణలు విద్యార్థి దశ నుంచే మొదలు పెట్టాలని దానికి అనుగుణంగా విశ్వంలో జరిగే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలియజే శారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, విద్యార్థిని సైన్సు ఆవిష్కరణల మీద దృష్టి పెట్టాలని, సమాజానికి పనికి వచ్చే ఆవిష్కరణలు ఆవిష్కరి అయ్యేలాగా ఆలోచించాలని తెలియజేశారు, వైస్ ప్రిన్సిపాల్ పురంశెట్టి రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ కలిగిన శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండాలని వారిలో ప్రతి విషయం శాస్త్రీయ కోణంగా ఆలోచించగలగాలని చెప్పారు.వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జె రాముడు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వి.ఉమాలక్ష్మి, డాక్టర్ ఎన్. వెంకటాద్రి, డాక్టర్స్ టి. సాంబశివరావు, కుమారి నవీన, హరి బాబు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండలంలో ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆకస్మిక దాడులు..



పెడన,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) : ఎక్సైజ్ అసిస్టెం ట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ వై.శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకుశుక్రవారం నాడు పలు ప్రాం తాల్లో దాడులు నిర్వహించారు.ఇన్స్పెక్టర్ పరసా వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ని గూడూరుమండలం రామా నుజ వత్తర్లపల్లి పల్లి గ్రామంలో నాటుసారా తయారీకి ఉపయోగించు సుమారు 210 లీ. పులిసిన బెల్లపు ఊట తో మురాల ఈశ్వరరావు ను పోసిన వారి పాలెం గ్రామంలో సుమారు 300 లీ. బెల్లపు ఊట తో అమృత నాగరాజు లను అదుపులోకి తీసుకొన్నారు. వీరిపై కేసులు నమోదు చేసి స్టేషన్ అప్పగించినారు. పులిసిన సుమారు 500 లీ. బెల్లపు ఊటను నేర స్థలము నందే ధ్వంసం చేయుటజరిగినది. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ రామ శేషయ్య సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులతో పాత్ర ఎంతో కీలకం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ నందు గల వాగ్దేవి స్కూల్ లో ఏర్పాటుచేసిన "సైన్స్ ఫెయిర్" ను శుక్రవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లలు నూతన ఆవిష్కరణలు చేసే విధంగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వార్డు సభ్యులు మక్సూద్, అజయ్ ప్రసాద్, నాయకులు తారా సింగ్, చిన్నా చౌదరి, ఆసిఫ్, జునైద్, ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ – బి "సృజన వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మైసమ్మ నగర్ – బి నూతన సంక్షేమ సంఘం సభ్యులకు తన అభినందనలు తెలియజేశారు. అలాగే కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, జగద్గిరి గుట్ట వేంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను, ప్రెసిడెంట్ బసప్ప గుప్త, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు రాములు, మాజీ కోశాధికారి సంతోష్, బస్తీ వాసులు పాపిరెడ్డి, హన్మంతు, నాగార్జున, ప్రేమ్ సాయి, చింటు, శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25% రాయితీ




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీని ప్రకటించారు.2020 స్కీంలో భాగంగా ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ రాయితీ వర్తిస్తుంది.ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి హెల్ప్? డెస్క్?ను శుక్రవారం ఏర్పాటు చేసారు.ఈ డెస్క్ లో బల్దియా అదనపు సీసీపీ గంగాధర్,జోనల్ సీపీ శ్యాంకుమార్,ఏసీపీ సాయిబాబలు అందుబాటులో ఉండి అక్కడికి వచ్చిన దరఖాస్తుదారుల అనుమానాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి మాట్లాడుతూ అనధికారిక ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు 2020లో రూ .వెయ్యి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవచ్చునన్నారు. ఇందుకు గాను పూర్తి ఫీజును మార్చి 31 లోగా చెల్లిస్తే....25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. దరఖాస్తు దారుల సౌలభ్యం కోసం వారికి తగు సేవలను అందించేందుకు జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్? డెస్క్?ను ఏర్పాటు చేసినట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి తెలిపారు.ప్రతి నిత్యం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది హెల్ప్? డెస్క్?లో అందుబాటులో ఉండి సేవలను అందిస్తారన్నారు .నిర్ధరితకాలంలో స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆ సమయంలో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులో పొందుపరిచిన సెల్ నంబర్లకు తదుపరి ఫీజు చెల్లింపు సమాచారం చేరిందన్నారు.దరఖాస్తు పురోగతి,ఫీజు చెల్లింపు సమాచారం,డాక్యుమెంట్ల పరిశీలన సహా ఇతర అంశాలపై ఎటువంటి సందేహాలున్నా జోనల్ కార్యాలయంలోని హెల్ప్? డెస్క్? ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. వివరాలకు హెల్ప్? డెస్క్? నంబరు 9391869141 లో సంప్రదించాలని ఆయన సూచించారు.హెల్ప్? డెస్క్?లో కొత్తగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. దరఖాస్తుదారులలో అవగాహన నిమిత్తం పలు ప్రాంతాలలో బ్యానర్లను సైతం ఏర్పాటు చేసామన్నారు.

## బిజెపికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర అధ్యక్ష పదవి మాదిగలకి ఇవ్వాలి: మాదిగ హక్కుల దండోరా..

**బెల్లంపల్లి ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** హైదరాబాద్ నాగార్జునసాగర్, హరిత విజయ విహార్ హోటల్లో రెండు రోజుల దండోరా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారు.ముఖ్య అతిథులుగా మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ హాజరై మాదిగ హక్కుల దండోరా జెండా ఆవిష్కరణ చేసారు.అనంతరం ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరుల చిత్రపటానికి నివాళులర్పించి,మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఎడ్యుకేషన్ బిల్డ్స్ బ్యూటిఫుల్ లైఫ్!!

● గురువు చెప్పే పాఠాలు భవిష్యత్తు పునాదులు ● ఫేర్ వెల్ ప్రతి విద్యార్థికి మధుర అనుభూతి ● ఇంటర్ సక్సెస్ ఉన్నత చదువులకు ఓపెన్ ఛాలెంజ్ ● గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్









**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎడ్యుకేషన్ బిల్డ్స్ బ్యూటిఫుల్ లైఫ్ అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) మడత రమేష్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో "ఫ్లెడ్లింగ్ ఫెస్ట్ 2025" పేరిట చేపట్టిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఫేర్ వెల్ పార్టీకి ఆ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ గురువు, ప్రస్తుత గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రజెంటేషన్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ లో రాష్ట్రస్థాయి మార్కులను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సైతం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ..... గురువు చెప్పే పాఠాలు ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు. విద్యార్థి జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే ప్రథమ లక్ష్యమైన చదువుపై ఫోకస్ పెట్టి అత్యధిక మార్కులు సంపాదించి ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలి అని సూచించారు. ఫేర్ వెల్ ప్రతి విద్యార్థికి ఒక మధుర అనుభూతి అని తెలిపారు. తన స్టూడెంట్ లైఫ్ లో ఇలాంటి పార్టీలలో ఎన్నో సార్లు ఆనంద క్షణాలను పొందినట్లు ఆనాటి జ్ఞాపకాలను సభా సాక్షిగా విద్యార్థినీ విద్యార్థులతో నెమరు వేసుకున్నారు. ఇంటర్ సక్సెస్ ఉన్నత చదువులకు ఓపెన్ ఛాలెంజ్ అని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి సమాజంలో వారికి గొప్ప పేరు తీసుకురావాలి అని సూచనలను చేశారు. అనంతరం కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ కార్యక్రమం ముఖ్య అతిథి ఏసీపీని ఘనంగా శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రంలోని అద్భుతమైన వాక్యాలను తన మాటల ద్వారా క్లుప్తంగా ఆనంద నయనాలతో చదివి వినిపించారు. తనకి తన గురువు అయిన ఏసీపీ రమేష్ ఇన్స్పిరేషన్ అని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తన గురువు ఏసీపీకి సాష్టాంగ నమస్కారం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాను ఎలాంటి కష్టనష్టాలకైనా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో విద్యార్థినీ, విద్యార్థులు ఆడి పాడి కేరింతలతో మధుర అనుభూతులను తమ తమ సెల్ ఫోన్లలో సెల్ఫీల ద్వారా చిత్రీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ తిరుపతిరెడ్డి, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, పోషక మహాశయులు పాల్గొన్నారు.

## జియో గేమ్స్ తో 7 సీస్ ఎంటర్టైన్మెంట్ భాగస్వామ్యం

7SEAS ENTERTAINMENT LTD

**హైదరాబాద్ : ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జియో గేమ్స్ తో హైదరాబాద్ కు చెందిన 7 సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. జియో గేమ్స్ తో భాగస్వామ్యంలోకి ప్రవేశించినట్లు ప్రకటించడానికి సంతోషంగా ఉందని 7 సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ మారుతి శంకర్ తెలిపారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా స్మార్ట్ఫోన్లు, సెట్–టాప్ బాక్స్ వినియోగదారులకు విభిన్న రకాల గేమ్లు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. జియో గేమ్స్ లో క్యాజువల్, అడ్వెంచర్, పజిల్, స్పోర్ట్స్ టైటిళ్ల మిశ్రమంతో గేమింగ్ అనుభవాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. జియో గేమ్స్ అనేది మొత్తం గేమింగ్ ప్రపంచాన్ని దగ్గరకు తీసుకువచ్చే వన్–స్టాప్ ప్లాట్ఫామ్. ఈ భాగస్వామ్యం స్మార్ట్ఫోన్లకు , జియో గేమ్స్ సెట్–టాప్ బాక్స్ వినియోగదారులకు విభిన్న శ్రేణిని అందుబాటులోకి తీసుకువస్తుంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం జియో గేమ్స్ లో క్యాజువల్, అడ్వెంచర్, పజిల్, స్పోర్ట్స్ టైటిళ్ల మిశ్రమంతో గేమింగ్ అనుభవాలను పెంచడానికి సిద్ధంగా ఉంది. వ్యూహం నుండి అధిక శక్తితో కూడిన ఆర్కేడ్ వినోదం వరకు, ఈ లైనప్లో అందరికీ ఏదో ఒకటి ఉంది – ఇప్పుడు జియో గేమ్స్ లో ఒక ట్యాప్ దూరంలో ఉంది. ప్రస్తుతం జియో గేమ్స్ లైబ్రరీలో త్వరలో మరిన్ని అనుసరించడానికి ఏడు గేమ్లు ప్రత్యక్షంగా ఉన్నాయి.జియో గేమ్స్ ఒక ప్రముఖ బ్రాండ్ వేగంగా అభివృద్ధి చెందుతున్న సమ్మేళనం. భారీ గేమర్ల స్థావరం ఉన్నందున ఇది మాకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మా గేమ్లను వారి ధ్రువీకరణ , మా ఆవిష్కరణ, అభివృద్ధికి ఒక గుర్తింపు. ఇది మా గేమ్లను స్మార్ట్ఫోన్లు జియో గేమ్స్ లోని సెట్–టాప్–బాక్స్ వినియోగదారులతో అనుసంధానించడానికి సహాయపడుతుంది, తద్వారా గేమింగ్ కమ్యూనిటీకి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. అందరూ చేయాల్సిందల్లా జియో గేమ్స్ యాప్ను డౌన్లోడ్ చేసుకుని, 7 సీస్ థ్రిల్లింగ్ అడ్వెంచర్ గేమ్లను ప్రసిద్ధ క్యాజువల్–పజిల్స్తో ఆస్వాదించడమేన ని 7 సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. మారుతి శంకర్ అన్నారు.7 సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ గురించి: ప్రస్తుతం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బి ఎస్ ఈ %–%7 సీస్ స్క్రిప్ కోడ్ 540874)లో జాబితా చేయబడిన 7 సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ (గతంలో 7 సీస్ టెక్నాలజీస్ లిమిటెడ్) ఒక స్వతంత్ర, ఐ పి –ఆధారిత గేమ్ డెవలప్మెంట్ కంపెనీ. ఈ కంపెనీ తన పోర్ట్ఫోలియోలో సాటిలేని, విస్తృత శ్రేణి శైలులతో అనేక అవార్డు గెలుచుకున్న గేమ్లను కలిగి ఉంది. గేమ్ల గురించి మరిన్ని వివరాల కోసం, దయచేసి 7 సీస్ వెబ్సైట్ www.7seasent.com కి లాగిన్ అవ్వండి.

## సర్ సివి రామన్ కు ఘన నివాళి

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో "సైన్స్ డే"**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల జవహర్ నవోదయ విద్యాలయ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో 'సైన్స్ డే ని నిర్వహించారు.ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు అందరూ అనేక రకాల విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన చిత్రపటాలు వివిధ రకాల ప్రాజెక్టులు ప్రాజెక్ట్ నమూనాలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శనకు ఉంచారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన అటు విద్యార్థిని విద్యార్థులను, ఇటు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులను ప్రదర్శనను తిలకించిన చిన్న పెద్దలందరికీ కూడా ఆనందోత్సాహాలకు గురిచేసినవి.ఈ కార్యక్రమంలో సర్ సీ. వీ. రామన్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి. విజయభాస్కర్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర ఆచార్యులు ఆచార్య జీ.వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశ వ్యాప్తంగా హైస్కూల్స్, కళాశాలలు,విశ్వవిద్యాలయాలలో మరియు సైన్స్ పరిశోధనా కేంద్రాలలో జాతీయ సైన్స్ దేను ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో నిర్వహించు కోవడం జరుగుతూ ఉంది.ఈ సంవత్సరపు ఉద్దేశ్యం 'అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సైన్సు మరియు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అని అన్నారు.సర్ సీ.వీ.రామన్ తన పరిశోధనను ఆవిష్కరించిన రోజు.సీ.వీ.రామన్ ఎఫెక్ట్ అంటే 'కాంతి కిరణం ద్రవము, ఘనము వంటి యానకాలను దాటినప్పుడు ఆ యానకము ద్వారా ప్రయాణించే కాంతిలో కొంతభాగము రంగు మారుతుంది.ఈ ప్రభావాన్ని రామన్ ఎఫెక్ట్ అంటారు.ఈ పరిశోధనకు గాను సీ.వీ.రామన్ కి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు.సీ. వీ.రామన్ ప్రపంచ గగన వీధులలో మన దేశ పతాకాన్ని రెపరెపలాడించిన గొప్ప భౌతిక శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన భౌతిక శాస్త్రంలో అనేక పరిశోధనలు చేశారు.వారు సైన్స్ రంగంలో చేసినటువంటి పరిశోధన లకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1954 భారతరత్న బిరుదుతో సత్కరించడం జరిగింది.ఆయన జీవితకాలంలో సగభాగం పరిశోధనలకే కేటాయించారు. రామన్ పకృతి ప్రియులు. అందులోని శబ్దాలు, రంగులు, విలువైన రాళ్ళు,వజ్రాలు మొదలైన వాటిపై పరిశోధనలు చేశారు.ఆయన చిన్నతనం నుండి కూడా తెలివైన,చురుకైన విద్యార్థి.భౌతికశాస్త్రంలో విశేషమైన ప్రతిభా పాటవాలను చూపారు.ఆయనను దేశవిదేశాలలో అనేక గౌరవ డాక్టరేటు పురస్కారాలు వరించాయి.ఆయన మనదేశంలో వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి పొందిన కాంతి పుంజం.అలాగే ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం అని కొనియాడారు.ఆనాటి అరకొర వసతులతోటే ఆయన తన పరిశోధనలను కొనసాగించారు. ఆయన పరిశోధన కేవలం రెండువందల రూపాయల వ్యయం గల పరికరాలతో తన పరిశోధనను ఆవిష్కరించిన గొప్ప విజ్ఞాన శాస్త్రవేత్త అని కొనియాడారు.ఆయన భారతరత్న అందుకున్న సమయంలో ఆయన ప్రసంగం 'విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగశాలల పరికరాలతో వికసించదు. నిరంతరము పరిశోధన,స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాను అనే ప్రసంగం నేటి యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలుస్తాయిఅని అన్నారు. సైన్స్ ప్రజలకోసం,ప్రగతి కోసం అని ఆచార్య వెంకటయ్య పేర్కొన్నారు. విజ్ఞానశాస్త్రం మన దైనందిన జీవితంలో ఒక భాగము. ముఖ్యంగా విద్యారంగం,వ్యవసాయ రంగం,రసాయన రంగం, వైద్య రంగం,శక్తి, పరిరక్షణ,రవాణా ,కమ్యూనికేషన్,రక్షణ రంగం,ఆర్థిక శాస్త్రం,విశ్రాంత మరియు అన్వేషణపై ప్రజా విధానం మరియు వ్యక్తిగత నిర్ణయాలను సైన్స్ తెలియజేస్తుంది.సైన్స్ మన జీవితాన్ని సౌకర్యవంతంగా, సుసంపన్నంగా మార్చిందన్న విషయం అందరూ అంగీకరించేదే.క్రొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించడానికి మరియు వ్యక్తిగత,సమిష్టి సమాచారము తీసుకోవడానికి ఉపయోగ పడుతుంది అని పేర్కొన్నారు.భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే శాస్త్ర,సాంకేతిక రంగాలలో మరింత పురోభివృద్ధి సాధించాలనీ,సాధించడానికి భారత ప్రభుత్వం పరిశోధనా రంగానికి పెద్ద పీట వేసి బడ్జెట్ లో మరిన్నీ అధిక నిధులు కేటాయించాలి అని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం వలన మూఢనమ్మకాలైన బాణామతి, చేతబడి,భ్రూణ హత్యలు మొదలైన వాటి బారిన పడి ఆస్తి నష్టమే కాకుండా ప్రాణనష్టం కూడా జరుగుతుంది.వీటికి పరిష్కార మార్గము సైన్స్ లో ప్రగతి సాధించడమే అని తెలిపారు.నేటి విద్యార్థులు చెడు అలవాట్లయిన ధూమపానం, మద్యపానము,మాదక ద్రవ్యాల సేవనానికి దూరంగా ఉంటూ సోషల్ మీడియాలో కాలాన్ని వృథా చేసుకోకుండా విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందిపుచ్చుకుని ప్రపంచ విద్యార్థులతో పోటీ పడాలి అని కోరారు.సైన్స్ రంగాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న ఈ తరుణంలో ఉన్నత విద్యలో సైన్స్ ను ఎన్నుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్.మిత్రి,అధ్యాపకులు శ్రీనివాసరావు,రామచంద్రు,ఎం చౌదరి,ఎం ఆదినారాయణ రెడ్డి,ప్రసన్న కుమారి ఈపీటిఆర్ఐ గచ్చిబౌలి సభ్యులు విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన!!

● నాణ్యతలో నో కాంప్రమైజ్
● మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలో శివాజీ నగర్ సాయిబాబా ఆలయం పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..... నాణ్యతలో నో కాంప్రమైజ్ అని కాంట్రాక్టరుకు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు.

## సహాయ చర్యలకు బయలుదేరిన సింగరేణి టీమ్!!

● యాక్సిడెంట్ ప్రాంతంలో రక్షణతో విధులు నిర్వర్తించాలి
● సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**వారం క్రితం శ్రీశైలం సొరంగమార్గంలో జరిగిన ప్రమాదంలో సహాయ చర్యలకు సింగరేణి సంస్థ తన వంతు బాధ్యతగా రెస్క్యూ, ఇతర బృందాలు శుక్రవారం ఆర్జీవన్ జనరల్ మేనేజర్ కార్యాలయం నుండి తరలించారు. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ.... యాక్సిడెంట్ ప్రాంతంలో రక్షణతో విధులు నిర్వర్తించాలి అని సూచించారు. ఈ ఆపరేషనులో పాల్గొన్న వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీయం, పర్సనల్ మేనేజర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ఆవిష్కరణలతో వైజ్ఞానిక పురోగతి!!

● శాస్త్రీయ పరిశోధనలతో వికసిత్ భారత్ ● సైన్స్ అభివృద్ధితో మానవ సంక్షేమం
● ఆలోచన రేకెత్తిస్తున్న స్టూడెంట్స్ సైన్స్ ప్రాజెక్ట్స్
● డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. కళాశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రావీణ్యాలతో సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి, ప్రదర్శించి అతిథులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ..... ఆవిష్కరణలతో వైజ్ఞానిక పురోగతి సాధించవచ్చుని విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. శాస్త్రీయ పరిశోధనలతో వికసిత్ భారత్ నిర్మాణం అవుతుందని అన్నారు. సైన్స్ అభివృద్ధితో మానవ సంక్షేమం సాధ్యమని తెలిపారు. సైన్స్ గ్లోబల్ లీడర్ షిప్, వికసిప్ భారత్ అనే అంశాలపై కళాశాల లెక్చరర్ డాక్టర్ జి.రమేష్ రెడ్డి సెమినార్ ద్వారా క్లుప్తంగా వివరించారు. స్టూడెంట్స్ సైన్స్ ప్రాజెక్ట్స్ ఆలోచనను రేకెత్తిస్తున్నవని తెలిపారు. అనంతరం ప్రాజెక్టులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రిన్సిపల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు సవిత, శారద, కిరణ్మయి, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పంట రకాలను సాగుచేస్తున్న కెవికే ఆదివాసీ రైతులకు పురస్కారాలు....

**బెల్లంపల్లి ఫిబ్రవరి 28 (వార్తాప్రభ** వ్యవసాయ సంకేతికత అను ప్రయోగ సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా లొ పంట రకాలు, రైతుల హక్కుల పరిక్షణపై తెలంగాణ లోని కృషి విజ్ఞాన కేంద్రలకు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని 16 కేవీక్ ల నుండి శాస్త్రవేత్తలు, పాత పంటలు సాగు చేస్తున్న రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి, ఆర్ త్రిలొచన మహాపత్ర, చైర్మన్,పిపివి ఎఫ్ ఆర్ ఏ, న్యూ ఢిల్లీ, డి ఆర్ షేఖ్ మీరా, డైరెక్టర్, ఆటారి, హైదరాబాద్,పిపివి ఎఫ్ ఆర్ ఏ సిబ్బంది పాల్గొని పాత పంట రకాలు రైతుల హక్కులు వాటివల్ల కలిగే ప్రయోజనాలు, వాటి సంరక్షణ, రిజిస్టర్ చేసుకునే విధానం గురించి వివరించారు.

# ఎడిటోరియల్

## పేదలకు కూటమి సర్కార్ ఆరోగ్య వరం!

ఏపీలో పేదలకు మధ్యతరగతి వర్గాలకు ఆరోగ్యవరాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం ఇచ్చింది. 2025-2026 వార్షిక బడ్జెట్ లో ఏకంగా పాతిక లక్షల రూపాయల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయబోతున్నారు. ఇది నిజంగా మంచి పథకంగా చూడాల్సి ఉంది. రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు పాతిక లక్షల రూపాయలతో ఈ ఆరోగ్య బీమా పథకం అమలులోకి తెస్తామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీకి తెలియచేశారు. ఈ పథకం అమలుతో పేదలు మధ్యతరగతి వర్గాలు కూడా నేరుగా కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని పొందవచ్చు. అంటే వారి ఆరోగ్యానికి చక్కని భరోసాగా ఈ పథకం ఉంటుంది అన్న మాట. సాధారణంగా ఆరోగ్య బీమాలను ఉన్నత మధ్యతరగతి వర్గాలు ఉన్నత వర్గాలు తీసుకుంటారు. దాని వల్ల వారికి మేఉ జరుగుతుంది. వారి ఆరోగ్యానికి ఒక బీమా ధీమా కూడా ఉంటాయి. కానీ పేదలు మధ్యతరగతి వర్గాలకు ఆ చాన్స్ లేదు. పాలసీలు వారు అధిక మొత్తాలు చెల్లించి తీసుకోలేరు. వారికి ఆ స్తోమత ఉండదు. దాంతో వారు ఇబ్బందులో పడతారు. ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినపుడు లక్షలలో ఖర్చు తట్టుకోలేరు. ఇక ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో సేవలు అందినా ఇపుడు దాని విష్యంలో కూడా పెద్దగా ఉపయోగం ఉండటం లేదు. చాలా కార్పోరేట్ ఆసుపతులు ఆరోగ్యశ్రీని పక్కన పెడుతున్నాయి. దీంతో హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటేనే ఆపత్కాలంలో ప్రాణాలు నిలిచినట్లుగా ఉంటుంది. అయితే ప్రభుత్వమే ఈ విషయంలో చొరవ చూపించి ఆరోగ్య బీమా కింద ఏడాదికి పాతిక లక్షలు ఒక కుటుంబం కోసం పాలసీని తీసుకోవడం హర్షణీయమని అంటున్నారు. ఈ పలసీకి అయ్యే సొమ్ముని ప్రభుత్వమే ప్రతీ ఏటా చెల్లిస్తుంది. దాంతో ఇది ఒక విధంగా ఆరోగ్య వరంగా పేదలకు ఉంటుంది అని అంటున్నారు. కూటమి బడ్జెట్ లో మిగిలిన పథకాలు ఎలా ఉన్నా ఇది మాత్రం చక్కని పథకమని అంటున్నారు. దీనిని కనుక ఏపీలో అమలు చేస్తే దేశంలో అనేక రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా ఉంటుందని అంటున్నారు.

## బిజెపి ముఖ్య నేతలతో,ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే సుజనా చౌదరి భేటీ...



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీ లతో భేటీ నిర్వహించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి బడ్జెట్ ను అసెంబ్లీ ప్రవేశ పెట్టిన తర్వాత నేతలు భేటీ అయ్యారు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మరియు బిజెపి ఎమ్మెల్యేలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎనిమిది నెలలు గా కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం విషయంలో సంతృప్తిని వ్యక్తం చేసారు.. ఏపీలో బిజెపిని బలోపేతం చేయటం వంటి పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్, అనకాపల్లి ఎంపీ సి యం రమేష్, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,బీజేపీ సంఘటన జనరల్ సెక్రెటరీ మధుకర్ జి తదితరులు పాల్గొన్నారు....

## ముదిగుబ్బలో పరస్పరం ఫిర్యాదులు




**ధర్మవరం ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వీరనారాయణస్వామి ఉత్సవంలో గురువారం జరిగిన ఘటనల దృష్ట్యా ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇరువర్గాలు ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశాయి. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందు జాగ్రత్తగా సీఐ శివరాముడు డివిజన్లోని పట్నం, తాడిమర్రి, బత్తలపల్లి నుంచి అదనపు పోలీసులను రప్పిస్తున్నారు.

## మా మంచి మాస్టారు!

బడిలోకి మాస్టారు
ప్రేమగా వచ్చారు
కొత్త కొత్త విషయాలు
గొప్పగా చెప్పారు
మానవతా విలువలు
మనకు బోధించారు
జీవితాన చదువులు
ముఖ్యమని తెలిపారు
పెద్దోళ్ల సలహాలు
తీసుకోమన్నారుజి
కన్నోళ్ల పద్ధతులు
పాటించమన్నారు
విలువైనది కాలము
వాడుకోమన్నారుజి
అతి చిన్న జీవితము
జాగ్రత్త! అన్నారు
మా మంచి మాస్టారు
మా పాలిట దైవము
చీకటి తరిమి భవిత
వెలిగించే దీపము
ప్రియమైన మాస్టారు



మా క్షేమమే కోరు
కనుపాపలా కాసే
వారికి సాటి లేరు

**-గద్వాల సోమన్న**
,ఎమ్మిగనూరు,9966414580.

# డబ్బులు ఊరికే రావు...అందుకే హెల్మెట్ పెట్టుకుని రూ వెయ్యి జరిమానా నుండి తప్పించుకోండి

**● శుక్రవారం అర్ధరాత్రి నుంచి ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు కఠినతరం ● హెల్మెట్ విస్మరించారో...వాహన చోదకులకు రూ వెయ్యి జరిమానాతో పాటుగా లైసెన్స్ కి మూడిందే.... ● వాహన చోదకులరా ఇకనుండి మీ సాకులు చెల్లవు తస్మాత్ జాగ్రత్త.**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సార్ గుడికి వెళుతున్నాను.. .సార్ పిల్లలను బడికి తీసుకెళుతున్నాను..సార్ మా అమ్మకు మందులు కొసం ఇప్పుడే బయటకు వచ్చాను....ఇలాంటి సాకులు ఇకనుండి చెల్లవు.. వాహన చోదకులరా... తస్మాత్ జాగ్రత్త.. ఎందుకంటే శుక్రవారం అర్ధరాత్రి నుండీ ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు కఠినతరం చేశారు. ఇది వారి వ్యక్తిగత వేధింపులు కాదు. కోర్టు వారి ఆదేశాలు మాత్రమే.ఇప్పటి వరకూ ఆ..రూ135 మాత్రమేగా సింగిల్ బిర్యానీ ధరే అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారంతా అర్ధరాత్రి నుంచి అందరూ తప్పనిసరి గా హెల్మెట్ వాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. హెల్మెట్ లేకుంటే మోటారు వాహనాలు నడిపితే వాహన చోదకులకు రూ 1000 జరిమానా దాంతో పాటుగా మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నారు. ఎవ్వరు సిఫార్సు చేసినా ఎంత పలుకుబడి వున్నా తగ్గేదేలే..ఎవ్వరి మాటా వినేదేలే..అన్నట్లుగా ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఆ అంతా మనకు తెలిసిన వేరేగా మనకు జరిమానా వేయరులే అంటూ పరిస్థితులు తేలిగ్గా అంచనా వేసే విలేకరులు, పోలీసులు, న్యాయవాదులు కూడా ఈ నిబంధనకు అతీతులు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్ గా పరిగణనలోకి తీసుకోవాలని



ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు సలహా ఇస్తున్నారు. ఈ విషయంపై నగర ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నగరంలో మంచి బ్రాండెడ్ కంపెనీల హెల్మెట్స్ కేవలం రూ 800 లకే లభిస్తున్నాయని ఒక్కసారి 8 వందలు ఖర్చు పెట్టి హెల్మెట్ కొని వాడితే రూ వెయ్యి జరిమానా తప్పుతుంది. 3 నెలలు లైసెన్స్ రద్దు తప్పుతుంది. అందుకే అందరూ హెల్మెట్ వాడి రోడ్డు ప్రమాదంలో నిండు ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చు జరిమానా... లైసెన్స్ రద్దు నుండి తప్పుకోవచ్చని సలహా ఇచ్చారు....

# క్షయ వ్యాధిగ్రస్తులతో పనులు చేయిస్తున్న విజయవాడ పశ్చిమ లోని హెూటళ్ల యజమానులు

**● అల్పాహారం, భోజనాలు తో పాటుగా అంటు వ్యాధులు అందిస్తున్న వైనం ● క్షయ రోగ వ్యాప్త కేంద్రాలుగా నగరంలో పలు హెూటళ్ళు..? ● ప్రజా ఆరోగ్య శాఖ అధికారులూ అప్రమత్తం అవ్వండి**

**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొంతమంది హెూటళ్ల యజమానులు క్షయ వ్యాధిగ్రస్తులతో పనులు చేయస్తున్నారని విశ్వసనీయ సమాచారం. విజయవాడ నగరంలో, రాష్ట్రంలో అలాగే దేశంలో క్షయ వ్యాధి నియంత్రణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కంకణం కట్టుకొని నిర్విరామంగా క్షయ వ్యాధిపై పోరాటం సాగిస్తూనే ఉన్నాయి. ప్రతి ఏడాది మార్చి 24 న ""ప్రపంచ టి బి డే " సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో క్షయ నివారణకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తూనే వున్నారు.అలాగే ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధి నియంత్రణ, దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తున్నారు. క్షయ వ్యాధి విభాగం సిబ్బంది ఎంతో ఓర్పుతో రోగులకు సేవలు అందిస్తున్నారు. ఇంత చేస్తున్నా వలస కార్మికులు, ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి వచ్చిన వారు అవగాహన లోపంతో ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఆకలి ఆరాటంలో జీవన పోరాటం సాగించే నిరాశ్రయులు జీతం లేకుండా క్షుద్బాధతీరితే చాలు అనుకొనే వారు దొరకడమే ఆలస్యం హెూటళ్ల యజమానులు తమ తమ హెూటళ్లలో పనులు చేయడానికి పెట్టుకొంటున్నారు. వారు ఏ జబ్బులతో ఉన్నారో యజమానులకు పట్టదు. ముఖ్యంగా విజయవాడ రైల్వే వెస్ట్ బుకింగ్ సెంటర్లో వున్న హెూటళ్ళు,అలాగే పాతబస్తీలో లెనిన్ భవనం వద్ద ఉన్న ఓ ప్రముఖ పాస్ట్ ఫుడ్ హెూటల్ పంజా సెంటర్, గణపతిరావు రోడ్డు లో ఉన్న హెూటల్స్ లో క్షయ వ్యాధి పీడితులు ఉన్నారని విశ్వసనీయ సమాచారం. ఐతే వారంతా విపరీతంగా దగ్గుతూనే వంట పనుల్లో పాల్గొంటున్న విషయం బాధితులకు,హెూటల్ యజమానులకు తప్ప ఇంకెవరికి తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. రోగలక్షణాలు తీవ్రమైన బాగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో బాధితులు కొత్తపేట లోని షేక్ రాజా సాహెబ్ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న టి బి నియంత్రణ కేంద్రంలో చికిత్స పొందుతున్నారని తెల్సింది. వ్యాధి నిర్ధారణ చేసి ట్రీట్మెంట్ కోర్సు ప్రారంభించే సమయానికి రోగులు పత్తాలేకుండా పోతున్నారు. ప్రభుత్వం టి బి నిర్ధారణ రోగులకు నెలకు వెయ్యి రూపాయలు మందుల ఖర్చులు కోసం బ్యాంకు ఖాతాల్లో జమ చేసే అవకాశం కల్పించారు. ఐతే టి బి




రోగులతో వారి పేరున బ్యాంకు ఖాతాలు తెరవాల్సి ఉంది. అనధికార అంచనా ప్రకారం కొత్తపేట టి బి నియంత్రణ కేంద్రం లో పొరుగు రాష్ట్రాల నుంచి నగరానికి వలస వచ్చిన సుమారు 20 మంది రోగులు పత్తా లేకుండా పరారయ్యారు. హెూటల్స్ లో అల్పాహారం గాని ,భోజనం గాని తిన్నవారు ఎంతటి ప్రమాదంలో ఉన్నారో ఊహించడమే కష్టంగా మారింది. "ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు హెూటళ్లలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి"విజయవాడ నగరంలో ఆర్టీసీ బస్టాండ్,రైల్వే స్టేషన్ ,కాళేశ్వరరావు మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న హెూటళ్లలో పనిచేస్తున్న కార్మికులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అవసరమైతే బలవంతపు రక్త పరీక్షలు చేయించాలి.ప్రతి కార్మికుని ఆరోగ్య స్థితిగతులు గురించి అరా తీసి వారంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే హెూటళ్లలో పనిచేసే దిశగా తగిన చర్యలు చేపట్టాలి.

# "అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా...

## మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఎస్ . హెచ్.ఓ.లో అత్యంత రాయితీతో మహిళలకు ఆరోగ్య పరీక్షలు

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత రాయితీతో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు లోని 2/1 బ్రాడీపేట లో గల ఎస్ హెచ్ ఓ బిల్డింగ్ లోను, కొత్తపేటలోని ధర్మ భవన్ లో నిర్వహించే ఈ పరీక్షలలో 86 పరీక్షల కంప్లీట్ హెల్త్ చెకప్ తో పాటు మధుమేహం ,థైరాయిడ్ ఎనీమియా ,ప్రెగ్నెన్సీ, ఇన్ ఫెర్టిలిటీ, హిర్సుటీజం ప్రొఫైల్స్ తో పాటు అన్ని రకాల హార్మోన్ పరీక్షలు , అల్ట్రా సౌండ్ స్కానింగ్, క్యాన్సర్ మార్కర్స్, మెమోగ్రామ్ ,పాప్ స్మియర్, ఎఫ్.ఎన్.ఏ.సి వంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ను నిరోధించే హెచ్.పి.వి వ్యాక్సినేషన్ సదుపాయం కూడా రాయితీ ధరలలో అందిస్తున్నామన్నారు .పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత వైద్య సలహాలు అందజేస్తామన్నారు. అంతేకాక మార్చి 9వ తేదీ ఆదివారం ఉదయం 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశం మందిరంలో "మహిళల ఆరోగ్య సమస్యలపై శాస్త్రీయ అవగాహన సభ -ఉచిత వైద్య సలహా శిబిరం" నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టీ సేవా కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి

**సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 : (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర బడ్జెట్లో పరిశ్రమల అభివృద్ధికి కేటాయింపులు పెంపుదల చేసి యువతకు ఉపాధి కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ విశ్లేషించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ బడ్జెట్లో పరిశ్రమల అభివృద్ధికి, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన చేయూతను అందించేలా చేసి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తగిన ప్రోత్సాహకాలు లేకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశ్రామిక ఉత్పాదన పెంపుదలకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తద్వారా పరిశ్రమలు పెరిగితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక సహజ వనరులు ఉన్నాయని, అలాగే పరిశ్రమలు పెట్టేందుకు అనువైన పరిస్థితులు కూడా ఉన్నందున ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించి పరిశ్రమలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్ 3.22 లక్షల కోట్ల రూపాయలకు చూపించినా, దానిలో నూతన పరిశ్రమల స్థాపనకు, చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి , యువత ఉపాధి కల్పనకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలతో బడ్జెట్లో అవసరమైన సవరణలు చేయాలని ఆయన సూచించారు. పరిశ్రమలను ప్రోత్సహిస్తే క్రమానుగతమైన ఆదాయం పెరిగి రాష్ట్రం మంచి అభివృద్ధిని సాధించగలదని ఆకుల శ్రీనివాస్ వివరించారు. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసి తగిన వసతులను కల్పించడం ద్వారా నూతన పారిశ్రామికవేత్తలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు.



# దోమల నివారణకు కట్టుదిట్టంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమం







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు నగరంలో పెరుగుతున్న దోమలను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే ను ఈ శుక్రవారం 28వ డివిజన్ భాను నగర్ లో మలేరియా సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిలో ఉత్పత్తి అయిన దోమలను చూపించడమే కాకుండా వాటిని ఎలా అరికట్టాలి ప్రతి శుక్రవారం మన ఇంటి పరిసరాల్లో ఉన్న చిన్న చిన్న నీటి నిల్వలను ఎలా పారివేయాలి తద్వారా దోమలను ఎలా అరికట్టాలి వాటి నుండి అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి విషయాలపై మలేరియా సిబ్బంది స్థానికులకు తెలిపారు.అంతేకాకుండా దోమల నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జక్కంపూడి కాలనీలో గల కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను ట్రక్సర్ మిషిన్ సహాయంతో మధురానగర్ బుడమేరు వద్ద బోటులతో మలేరియా సిబ్బంది పరిశుభ్రపరచి నీటి ప్రవాహంలో ఎటువంటి అటకం లేకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్, మలేరియా సిబ్బంది ఆశా వర్కర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ కార్యాలయాల్లో ఓపెన్ ఫోరం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు**







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి శుక్రవారం సర్కిల్ పరిధిలో గల సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించే ఓపెన్ ఫోరంను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం సర్కిల్ కార్యాలయాల్లో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు నిర్వహించారు.ఈ ఫోరం ద్వారా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం, బిల్డింగ్ పెనాల్టీ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారి సందేహాలను తీర్చారు. అంతేకాకుండా లయోలా కాలేజ్ రోడ్డు, బి ఆర్ పి రోడ్ వద్దగల ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నిర్వహించే ఓపెన్ ఫారంలలో ఎల్ఆర్ఎస్, బి పి ఎస్, లో దరఖాస్తు చేసిన వారి సందేహాలను తీరుస్తున్నారని మరోవైపు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఫీల్డ్ లెవెల్లో నగరంలో ఉన్న ఆక్రమణలన్నీ కమిషనర్ ఆదేశాల మేరకు తొలగిస్తున్నామని, పోల్స్ పైన, డివైడర్ల పైన, అనధికారంగా పెట్టిన బ్యానర్లు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని అన్నారు.నగరంలో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను ఒప్పందమున్న ట్రాక్టర్ల ద్వారా తొలగిస్తున్నామని ప్రతిరోజు దాదాపు 15 టన్నుల వరకు నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తూ ఎక్సెల్ ప్లాంట్ కు తరలిస్తున్నామని అన్నారు.ఈ శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె నియోజకవర్గ పరిధిలోని కనగాల శ్రీ సర్వ కార్య సిద్ధిగణపతి దేవాలయం లో ప్రత్యేక పూజలు

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రేపల్లె నియోజకవర్గ పరిధిలోని కనగాలలోని సిద్ధి గణపతి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కనగాలలో సర్వ కార్య సిద్ధి గణపతిని మొక్కుకున్న వారికి సర్వకార్యాలు సిద్ధిపడటం విశేషమని అట్లాంటి దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానములు, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని అందరూ కూడా ప్రతి రోజూ వినాయకుడిని దర్శించుకున్న అవకాశం లభించిందన్నారు. కనగాల గ్రామంలో తొలి పూజ విఘ్నేశ్వర స్వామి అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురలీకృష్ణ, అర్చకులు కట్టా సుబ్బారావు, గుర్రం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్రాభివృద్ధి... ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించే బడ్జెట్

● మూల ధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు బాటలు ● వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు అద్భుత అవకాశం ● సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు ● పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయింపులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది ● రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ని స్వాగతిస్తున్నాం ● అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తి స్థాయి భరోసానిస్తూ రూపొందించిన కూటమి ప్రభుత్వ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఓ వైపు రాష్ట్ర భవిష్యత్తుకు అవసరం అయిన మౌలిక వసతుల అభివృద్ధిని పెంచేందుకు మూలధన వ్యయాన్ని భారీగా పెంచి భవిష్యత్తుకు బాటలు వేస్తే, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు తగిన కేటాయింపులు బడ్జెట్ లో చేశారని పేర్కొన్నారు. శాసన సభలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు 2025, 2026 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. అనంతరం బడ్జెట్ పై మనోహర్ , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , శాసన సభ విప్ లు బొమ్మిడి నాయకర్ , అరవ శ్రీధర్ , బొలిశెట్టి శ్రీనివాస్ , ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మూలధన వ్యయం భారీగా పెంచడం వల్ల మౌలిక సదుపాయాలు మెరుగుపర్చి, పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం కలుగుతుంది. గత ప్రభుత్వ పాలనలో పెట్టుబడుల సాధనకు నిధుల కేటాయింపుపై వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. కూటమి ప్రభుత్వం 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ. 47 వేల కోట్లను మూల ధన వ్యయం కింద ప్రతిపాదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి. దానికి ఈ రూ. 47 వేల కోట్ల మూలధనం ఉపయోగపడుతుంది. ఎన్నికలకి ముందు కూటమి పక్షాలైన జనసేన, టీడీపీ, బీజేపీ కలసి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ అమలుకు బడ్జెట్ లో చేసిన కేటాయింపులు అభినందనీయమన్నారు. పేద కుటుంబాలను ఆదుకోవడానికి రూపొందించిన పింఛన్ల పథకానికి పూర్తి స్థాయిలో కేటాయింపులు జరిగాయి. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే దీపం 2 పథకం అమలుకు రూ. 2,601 కోట్లు కేటాయించడం జరిగింది. గత దీపావళికి ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఇప్పటికే 94 లక్షల మంది లబ్దిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఉపశమనం కలిగించేందుకు కేంద్రం నుంచి వచ్చే సాయంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ మేరకు రూ. 20 వేల చొప్పున రైతు సోదరులకు అందించేందుకు కేటాయించడం అభినందనీయం. మే మాసంలో తల్లికి వందనం పథకం కింద చదువుకునే బిడ్డలకు రూ. 15 వేల చొప్పున అందించేందుకు వీలుగా ఈ పథకానికి రూ. 9,407 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టే విధంగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయింపులుపరిపాలన చేతకాక, వచ్చిన అవకాశాలు వినియోగించుకోక గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను ఏ విధంగా నిర్వీర్యం చేసిందో చూశాం. నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలు అంతా చూశారు. జల్ జీవన్ మిషన్ కోసం గతంలో కేంద్రం నుంచి వచ్చిన రూ.13,499 కోట్లు అప్పటి ప్రభుత్వం సక్రమంగా వినియోగించలేకపోయింది. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖకు ఈ బడ్జెట్ లో రూ.18 వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్ నెట్వర్క్ పెంచే ప్రయత్నం మొదలు పెట్టారు. ఈ ప్రక్రియలో భాగంగా 4,300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రాగా, ఇప్పటికే 3 వేల కిలోమీటర్ల మేర యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారు. మరో 1300 కిలోమీటర్లు మార్చి నెలాఖరులోపు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు.

**ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవతో జల జీవన్ మిషన్ గడువు పొడిగింపు** శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకం ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు సరఫరా చేసే విధంగా కార్యక్రమం చేపట్టబోతున్నాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 95.44 లక్షల కుటుంబాలకు తాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని జల జీన్ మిషన్ అమలు గడువు గత ఏడాదే ముగియగా, గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ల చలవతో ఈ పథకం మరో నాలుగేళ్లు కేంద్రం పొడిగించింది. దీనికి చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ, ఉద్యానవన రంగాలకు రూ. 13,494 కోట్లు కేటాయించి అన్నదాతకు అన్ని విధాలా అండగా నిలిచే ప్రయత్నం చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం. ధాన్యం కొనుగోలు చేయడమే కాదు 5.5 లక్షల మంది రైతులకు రూ. 7,600 కోట్లకు పైగా మొత్తం 48 గంటల్లోనే చెల్లింపులు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం వారి కళ్లలో ఆనందాన్ని నింపిందన్నారు. రాబోయే రోజుల్లో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.

**విద్యుత్ సబ్సిడీ ప్రకటనతో ఆక్వా రంగానికి ఊతం** పవన్ కళ్యాణ్ గతంలో పిఠాపురం నియోజకవర్గంలో చేబ్రోలు గ్రామాన్ని సందర్శించి పట్టు రైతుల ఆవేదనను తెలుసుకున్నారు. వారికి భరోసా ఇచ్చే విధంగా మంచి కార్యక్రమం తీసుకువస్తామని చెప్పారు. ఈ రోజు ఆ హామీని అమలు చేసే దిశగా ఉప ముఖ్యమంత్రి ప్రతిపాదనలు ఆమోదిస్తూ లీఫ్ టూ క్లాత్ అనే కార్యక్రమాన్ని ఈ బడ్జెట్ లో ప్రతిపాదించడం అభినందనీయం. వైసీపీ ప్రభుత్వం ఆక్వా రంగాన్ని దెబ్బ కొట్టింది. ఒక మాఫియాలా ఏర్పడి రైతులను దెబ్బ తీసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆక్వా రంగానికి వాడే విద్యుత్ కు యూనిట్ కు రూ. 3.80 వసూలు చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు యూనిట్ రూపాయిన్నర ప్రతిపాదించి ఆ రంగాన్న ఆదుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒక మంచి ప్రభుత్వం ద్వారా మంచి పాలన అందిస్తాం. తెలుగు భాషాభివృద్ధికి కేటాయించిన నిధులను, పర్యాటక రంగాన్ని పరిశ్రమగా ప్రకటించడం పట్ల అభినందిస్తున్నాం. రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ ని జనసేన పార్టీ పక్షాన, శ్రీ పవన్ కళ్యాణ్ తరఫున స్వాగతిస్తున్నాం" అన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

**సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారుమనమంతా ఒకే పోలీసు కుటుంబం. పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతిని ధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శుక్రవారం పదవీ విరమణ చేసిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి సరిత , పోలీస్ అధికారులతో కలిసి వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవీవిరమణ పొందిన వారిలో అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎన్ ఎన్ నరసింహ వర్మ, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ జి నాగేశ్వరరావు, హెూంగార్డుహెూంగార్డు యూనిట్ ఎమ్ విజయరాజు వున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత, ఎ.ఓ. శ్రీమతి సునీత , ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీ శ్రీనివాసరావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వం తో ప్రతి కార్యకర్తకు భరోసాయిస్తున్న తెలుగుదేశం పార్టీ- పువ్వాడి వెంకటేశ్వర్లు

**కనిగిరి ఫిబ్రవరి 28 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. పామూరు పట్టణంలోని 269 బూత్ ఇంచార్జ్ షేక్ ఫత్తు మస్తాన్ కు టిడిపి సభ్యత్వాల కిట్ ను పువ్వాడి వెంకటేశ్వర్లు అందజేశారు. మండలంలోని బూత్ ల వారీగా కార్డులను అందజేశారు. అనంతరం పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు రమాదేవి, ఆవుల రమణమ్మ, అడుసుమిల్లి ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పందిటి హరీష్, బూత్ ఇన్చార్జులు బండ్ల నారాయణ, ఫత్తు మస్తాన్, బత్తుల సత్యనారాయణ, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భిక్షాటన వృద్ధ మహిళలు, వృద్ధులు లకు చీరల పంపిణీ

**వీధి వీధికి తిరుగుతూపరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు అందజేత**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాశివరాత్రి సందర్భంగా విజయవాడ నగరంలో అనేక ప్రాంతాలలో భిక్షాటన చేసుకుంటున్న అతినిరుపేద స్త్రీలకు నూతన వస్త్రములు (చీరలు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం హాజరైన డేగల రామారావు మాట్లాడుతూ నగరంలో ఉంటున్న నిరుపేదలను గుర్తించి పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ తరుపున,కందుల పరమేశ్వర రావు చేస్తున్న సేవలు అనితర సాధ్యం అన్నారు.ట్రస్ట్ వారు ప్రతి మాసంలో అమావాస్య రోజునా ఏదో ఒకసేవా కార్యక్రమాన్ని నిస్వార్థం గా చేయడం ఎంతైనా అభినందనీయం అనీ, ఇలాంటి నిస్వార్థ సేవా కార్యక్రమాలవల్లనే, పరమేశ్వరా చారిటబుల్ ట్రస్ట్, జిల్లా కలెక్టర్ చేతిమీదగా మెరిటోరియల్ సర్టిఫికెట్ అందుకొన్నారని గుర్తు చేశారు. ఈ ట్రస్ట్ భవిష్యత్ లో తమ సేవా కార్యక్రమాలను మరింతగా విశ్రుతం చేయాలని ఆకాంక్షించారు, అలాగే కందుల పరమేశ్వరరావు తన ట్రస్ట్ ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూనే, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం పై పలువులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వస్త్ర దాన కార్యక్రమానికి దాతలు శ్రీమతి అట్లూరి శ్రీదేవి , నేతి మహేశ్వర రావు , సీరా రమేష్ కుమార్, గన్నవరపు శ్రీనివాసరావు, కుక్కమళ్ల ప్రసంగి, షేక్ మాగ్బుల్ భాషా,శ్రీ చిర్ర రామకృష్ణ ,ఈ కార్యక్రానికి సహకరించిన దాతల కూ,సహాయ సహకారాలు అందించిన ట్రస్ట్ మిత్రబృందానికి డేగల రామారావుకిపరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నుంచి కందుల పరమేశ్వర రావు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

● వ్యవసాయం, నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం హర్షణీయం
● సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో 3,22,359 కోట్లతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలా వుందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ శుక్రవారం మధ్యాహ్నం విజయవాడలోని సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ వై.సి.పి. చేసిన విధ్వంసాలనుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్ళను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ లో రైతులకు అతి ముఖ్యమైన జలవనరుల శాఖకు 18,019 కోట్లు, పోలవరం ప్రాజెక్టు కోసం 6,705 కోట్లు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా 48,341 కోట్లతో ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ అందులో అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్ పథకం అమలుకు 9400 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి 12,773 కోట్లు, ఉపాధి హామీకి 6,026 కోట్లు కేటాయించటం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అట్లాగే పాఠశాల విద్యాశాఖ కు 31,805 కోట్లు, గ్రామాల అభివృద్ధి కొరకు పంచాయితీ రాజ్ శాఖకు 18,847 కోట్లు, జలజీవన్ మిషన్ కు 2,800 కోట్లు, ఇంధన శాఖకు 13,600 కోట్లు, ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లకు 27,518 కోట్లు, తల్లికి వందనం కోసం 9,407 కోట్లు కేటాయించటం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ వలన సాగుకు అవసరమైన పెట్టుబడి ఎతుక్కొనవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందించటం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రైతు సంక్షేమమే ప్రాధాన్యత అనే విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించి, పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపటం చారిత్రాత్మకమన్నారు. అలాగే ఈ బడ్జెట్ లో విద్య, సాగునీటి రంగం, ఐ.టి., పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనవంటి ఇతర రంగాలకు భారీ కేటాయింపులు చేయటం హర్షణీయమన్నారు. 2014-19 మధ్య టి.డి.పి. ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే 2019-24 మధ్యలో వై.సి.పి. ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసిందని, జగన్ పాలనలో మూలధన వ్యయం 60 శాతానికి తగ్గిందని మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి ప్రస్తుత బడ్జెట్ లో మూలధనం వ్యయం నిధులు పెంచి 40,635 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు.

## కలువాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



**కలువాయి, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ):** కలువాయి బివిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైన్స్ దినోత్సవం కార్యక్రమంను ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ ఆలీ ఆధ్వర్యంలో సైన్సు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 జి శేషగిరిరావు హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సైన్స్ యొక్క పాముఖ్యత, ఆవశ్యకత శాస్త్రవేత్తల పరిశోధనలు విద్యార్థులకు అవగాహన కలిగించారు, అనంతరం విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించి బాగా చేసిన విద్యార్థులను మరియు సైన్సు ఉపాధ్యాయులను అభినందించారు. ప్రయోగాలు బాగా చేసిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మల్లికార్జునరెడ్డి బి.శ్రీనివాసులు మరియు సైన్సు ఉపాధ్యాయులు ఓబులేసు దయాకర్ విజయ్ కుమార్ మహిళ సైన్సు ఉపాధ్యాయులు , ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## పిల్లలను పెద్దలను మైమరిపించిన సైన్స్ జాతీయ సైన్స్ ఎక్స్ పో

**సైన్స్ ఎక్స్పో ని ప్రారంభించిన 53 వ,డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ దినోత్సవం సందర్భంగా స్థానిక హమ్మీద్ స్ట్రీట్ లోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఎక్స్ పో ను 53 వ డివిజన్ కార్పోరేటర్ మహదేవు అప్పాజీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు మోడల్స్ ను ఆసక్తిగా గమనించారు. పాఠశాలలు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థుల లోని సృజనాత్మకత , ప్రతిభ వెలుగు చూసి , వారు ఉన్నతస్థాయి కి చేరుకోవడానికి దేహదపడతాయనీ, ఈ కార్యక్రమాన్ని రూపొందించడంలో కృషి చేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాల్ని అభినందించారు. తన ప్రతిభను ప్రదర్శించిన విద్యార్దులను ప్రోత్సహించారు. (నాణేలు)కాయిన్స్ కలెక్షన్ అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పవల్లి , విద్యాపతి , వి సి ఎస్ ,టీ ఏ కోశాధికారి ఎస్ ఈశ్వరరావు , ఓభా డివిజన్ అధ్యక్షులు వై. బాబూరావు , కార్యదర్శి ఎస్ కే ఖాదర్భాషా, శ్రీ వాణీ స్కూల్ ఎమ్ కే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతులు ః జిల్లా కలెక్టర్



**మచిలిపట్నం ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులను వివరిస్తూ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరుగుతున్న దృష్ట్యా అదనంగా మంచాలు, ఎక్సరే వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లో బెడ్లు, టేబుళ్ళు, ఐసియు బెడ్లు వంటివి అవసరం ఉందని కలెక్టర్కు తెలిపారు. రూ.20 లక్షలతో ఎక్సరే సీఆర్ సిస్టమ్, అదేవిధంగా మిగిలిన పరికరాల కొనుగోలుకు మరో రూ.25 లక్షల సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జయకుమార్, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు బోగవల్లి శ్రీధర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్ హృద్రోగంతో బాధపడుతూ విజయవాడలోనీ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పశ్చిమ శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.భోగవల్లి శ్రీధర్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే సుజనా ఆకాంక్షించారు.

## నిమ్రా లో జాతీయ సైన్స్ డే

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**-మండల పరిధిలోని నిమ్రా ఫార్మసీ కళాశాలలో జాతీయ సైన్స్ డే ను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ సైన్స్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమేనని, ఫార్మసీ విద్యార్థులకు సైన్స్ అతి ముఖ్యమైనదని, దానిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మోహన్ కృష్ణ, సిబ్బంది చంద్రశేఖర్ నాయక్, శ్రీకళ, వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పోరాటానికి రౌండ్ టేబుల్ సమావేశం




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**-రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర సమితి దశల వారి నిరసనల పిలుపు ఇచ్చిన సందర్భంగా సమస్యల పోరాటానికి కొండపల్లి మున్సిపాలిటీ ఏఐటీయూసీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో భవిష్యత్తు ప్రణాళిక పై చర్చ జరిపారు. కొండపల్లి ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ నాయకులు నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వేముల తిరుపతిరావు, గుంజా మధుసూదన్ రావు, నిమ్మగడ్డ జ్యోజి, నడకుదుటి విజయకుమార్ ఇతర మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం మరియు జనవిజ్ఞాన వేదిక 37వ ఆవిర్భావ దినోత్సవం




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**-కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా 28. 02.2025 న స్థానిక క్రాంతి హై స్కూల్ నందు సభ నిర్వహించడం జరిగినది. ఈ సభకు శ్రీ పెట్ల కామేశ్వరరావు గారు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ మామిడి సీతారామారావు, గౌరవాధ్యక్షులు జన విజ్ఞాన వేదిక కొండపల్లి, కే శ్రీనివాస్,జి. మురళీధర్ జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు, వి మురళీమోహన్ జెవివి జిల్లా అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం 2025ను ప్రపంచ శాస్త్రీయ ఆవిష్కరణలో భారతీయ యువత సాధికారత అనే అంశంగా నిర్ణయించడం జరిగినది. స్వాతంత్రం వచ్చిన 78 సంవత్సరాలలో శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించడానికి కారణం తొలి రోజుల్లో శాస్త్రవేత్తలు నాయకులు ప్రభుత్వ ఆధ్వర్యంలో సైన్స్ ఇచ్చిన ప్రాధాన్యత వల్ల అభివృద్ధి సాధించగలిగామన్నారు.

# ఘనంగా బేతాళ నృత్యాలతో మల్లన్న రథోత్సవం



**విస్సన్నపేట ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణం అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని బేతాళ నృత్యాలతో రంగురంగుల విద్యుత్ దీప అలంకరణలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వాళ్లకు రథోత్సవ గ్రామ ఊరేగింపులో వందలాదిమంది భక్తులు గడపగడపకు పవిత్ర జలం ఆరబోసి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్ట్ సభ్యులు శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గొట్టిపూళ్ళ నరసింహారావు( బుచ్చినాయన), గ్రామ సర్పంచ్ జి రమేష్ బాబు, జి చంద్రశేఖర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు ,వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, మల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**కైకలూరు, ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపాడు . సర్ సి . వి.రామన్ "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణ కు గుర్తుగా ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటాము. ఉదయం విద్యార్థులచే బ్రహ్మాండమైన వైజ్ఞానిక (సైన్స్ )ఆవిష్కరణలు .. నమూనాలు ప్రదర్శన...మరియు మధ్యాహ్నం నుండి సభావేదిక పై ప్రసంగాలు విజ్ఞాన విషయాల పై చర్చ ...భవిష్యత్ లో సైన్స్ అభివృద్ధి ఆవశ్యకత గురించి ఉపాధ్యాయుల విద్యార్థుల ప్రసంగాలు... కోలాహాలంగా జరిగాయి. సైన్స్ ఉపాధ్యాయులు బి.శారదారాణి , డి.రవికుమార్, కె.శంకర్ రావు మరియు పి.మధుమతి గార్లను ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు చేతులమీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు జి వెంకటేశ్వరరావు,ఎస్.నాగేశ్వరరావు, డి.సుబ్బారావు , ఎస్.రోజారాణీ , బి.స్వప్న,టీ.నగేష్, జె. నోబుల్ ,ఎం.లక్ష్మి కాంతమ్మ , సిహెచ్.శరత్, జి సూర్య కళ, జీవీఎస్.రామాంజనేయులు, మరియు విద్యార్థులతో సిఎంఎస్ సభ్యులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు.





విజయవాడ విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ ని లాకా వెంగలరావు యాదవ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన విజయవాడ ముత్యాలంపాడు యాదవ కళ్యాణ మండపం కమిటీ సభ్యులు గొడ్డటి సత్యనారాయణ యాదవ్,గుండాల సాంబాశివరావు యాదవ్, నరదల సత్యనారాయణ యాదవ్, కనపర్తి శేషమ్మ యాదవ్,అంగిరేకుల సాయి యాదవ్,గంపా శ్రీనివాసరావు యాదవ్,నక్కనబోయిన కాసులు యాదవ్, నరదల షాలీం రాజు తదితరులు **వార్తా ప్రభ, విజయవాడ**

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం.

**త్వరలో జిల్లా మహాసభలు.**





**హైదరాబాద్ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రుర్ లోని శ్రీరస్థ బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.

# తనపై దాడి చేశాడని మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి

**దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు**



**దంతాలపల్లి ఫిబ్రవరి 28 (వార్తా ప్రభ)**తనను ఎదురింటి వ్యక్తి దాడి చేశాడని మనస్థాపనతోబొడ్లాడ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందినట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి బొడ్లాడా గ్రామానికి చెందిన మేకల మల్లయ్య , వయసు 50 సంవత్సరములు. ఇతని ఇంటికి ఎదురు ఇల్లు గల వ్యక్తికి ,చెందిన పెంపుడు కుక్క చనిపోయిన కోళ్లను తీసుకువస్తుండగా, కుక్కను కట్టేసుకోమని మృతుడు చెప్పగా, దాంతో ఇరువురి మధ్య గొడవ జరిగి కొట్టడంతో మనస్థాపంతో మృతుడు అదే రాత్రి తన ఇంటికి సమీపంలో గల చర్చి ముందు ఉన్న చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని అన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# విజేత స్కూల్ లో ఘనంగా " సైన్స్ డే వేడుకలు"



**పొదలకూరు ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరు ఎంఈఓ జి.రేణుక గారు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటా రని రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర వెంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28 దీంతో ఆరోజునే "నేషనల్ సైన్స్ డే" గా జరుపుకోవాలని 1987 లో భారత ప్రభుత్వం ప్రకటించిందని భారత గడ్డపైనే చదువుకుని తలమానికమైన పరిశోధన జరిపి సైన్స్ లో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి "రామన్" ఆమె తెలిపారు. తరువాత విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్ట్ మోడల్స్ ను చూసి వాటి గురించి ప్రశ్నలు అడిగి వివరంగా తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్సు మోడల్స్ ఆకర్షనీయంగా ఉన్నాయని తెలిపి సర్టిఫికేట్స్ ఎంఈఓ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతికి అద్దం పట్టేలా బడ్జెట్

**బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్**



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**- రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా ఉందని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఆయన కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.48 వేలకోట్లు కేటాయించారన్నారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా తల్లికి వందనం పథకానికి రూ.9407 కోట్లు, అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.47,456కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.18847 కోట్లు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం 6705 కోట్లు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. విద్య, మున్సిపాలిటీలు, తెలుగు భాషాభివృద్ధి వంటి అంశాలపై ఈ బడ్జెట్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అలాగే మద్యం వినియోగం తగ్గేలా మద్యపాన వ్యతిరేక ప్రచారం కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. ఈ బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆకాంక్షకు అనుగుణంగా 2047 వికసిత్ భారత్ కు అనుసంధానంగా ఏపీని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని కృష్ణమోహన్ పేర్కొన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ శుక్రవారం ఇంద్ర కీలాద్రికి వచ్చారు. శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతి ని అమ్మవారి సన్నిధిలో ఉంచి, ఆశీస్సులు పొందారు. శ్రీ అమ్మ వారి దర్శనం అనంతరం అనివేటి మండపం లో వేద ఆశీర్వచనం ను ఆలయ పండితులు అందించారు. ఆలయ ఉపకార్యనిర్వహణాధికారి ఎం. రత్నరాజు ఆర్థిక శాఖ అధికారులకు ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందించారు.

# పూర్ణాహుతి తో ముగిసిన మహా శివరాత్రి ఉత్సవాలు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవం కార్యక్రమం శుక్రవారం పూర్ణాహుతితో ముగింపు పలికారు. గురువారం రాత్రి గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర జై దుర్గ అమ్మవారి లకు పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం రుద్ర హెూమము, చండీహెూమ కార్యక్రమము 12 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమముతో శివరాత్రి ఉత్సవములు ముగింపు జరిగాయని ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారి సహకారాం ఎంతో వుందని తెలిపారు. ఆలయ కమిటీ వారి సహకారంతో ఈ కార్యక్రమము దిగ్విజయముగా పూర్తి చేశామని తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం





**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, స్థానిక భజనమందిర్ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ సీ.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వి యస్. న్ మూర్తి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో డా . సీ.వి రామన్ చేసిన ఆవిష్కరణలు గురించి విద్యార్థులకు వివరించారు. రామన్ ఎఫెక్ట్ మరియు కాంతి విక్షేపణ గూర్చి తెలిపి ఆయనకు బౌతికాశాస్త్రంలో నొబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.ఎం శ్రీ జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యని నూతన అవిష్కరణాలు చేసే విధంగా అభ్యసించాలని కోరారు. పాఠశాల కోఆర్డినేటర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ విజ్ఞానరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయని, రేపటి ప్రపంచానికి అవసరాలు మారుతున్నాయని, మన అవిష్కరణాలు రేపటి అవసరాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు ఈ సైన్స్ ఎక్స్పో లో విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. కాలుష్య నియంత్రణ యంత్రం, నీటి సూదికరణ నమూనాలు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నమూనా మొదలగు ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీ రామకృష్ణ, ఇంఛార్జీలు శ్రీ హరికృష్ణ, శ్రీమతి స్రవంతి మరియు విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శుక్రవారం ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారము - ఇంద్ర కీలాద్రి మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 8 గంటల నుండి మండపారాధన,కలశారాధన, మూల మంత్ర హవనములు, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వినియోగం వైభవం గా జరిగాయి. అనంతరం ఉదయం 9 గంటల నుండి మహా శివరాత్రి ఉత్సవ పూర్ణాహుతి, ధాన్యకోట్నోత్సవం, వసంతోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్, స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం శివాలయం నుండి దేవతామూర్తులతో దుర్గా ఘాట్ చేరి, పవిత్ర కృష్ణానదిలో అవభృతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇదిలావుండగా మార్చి1 నుండి 3 వరకు రాత్రి 7గంటలకు ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవలు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.



# గుడివాడ పట్టణంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు





**గుడివాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** టైలర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం టైలర్స్‌డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లో ఘనంగా నిర్వహించారు. టైలర్స్ జెండాను జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావులతో కలసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి ఆవిష్కరించారు. ముందుగా కుట్టు మిషన్‌ను కనిపెట్టిన విలియం హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి అందమైన దుస్తులు తయారు చేసే విషయంలో దర్జీలది కీలకపాత్ర అని కొనియాడారు. దర్జీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే వృత్తిదారులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, కార్యదర్శి జన్ను శ్రీనివాసరావు, ట్రజరర్ ఎం.మంగరాజు, నాయకులు రసూల్ బేగ్, ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, ఎ.సాంబశివరావు, సిహెచ్ జోషి, రిజ్వాన్, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్ సత్యనారయణ, వి.నరసింహరావు, ఉమారాణి, మంజుల, పద్మావతి, కవిత, అన్నపూర్ణ, టిడిపి నాయకులు సిహెచ్ జగన్మోహనరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, గోవాడ శివ, సయ్యద్ జబీన్ తదితరులు పాల్గొన్నారు.

**మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నేత చోరగుడి రవికాంత్ ఆధ్వర్యంలో.. :** టైలర్స్ డే సందర్భంగా స్థానిక ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ కాంపెక్ల్ లోని నవభారత్ ఖాదీ స్టోర్స్ వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు చోరగుడి రవికాంత్ పాల్గొని మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ టైలర్స్‌కు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం టైలర్స్ కుటుంబాలను అదుకునే విధంగా తక్షణం చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, టైలర్ అబ్దుల్ ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో టైలరింగ్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా టైలరింగ్ వీధిలోని టైలరింగ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి, యూనియన్ నాయకులు టైలర్ లాజర్, కనకదుర్గ, మోహనరావు లను సత్కరించారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, వాకర్స్ జిల్లా 204 గవర్నర్ ఎలక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కోన రామారావు, అర్జా ప్రసాద్, లింగం చిట్టి బాబు, పొన్నూరు సత్యన్నారాయణ, బొప్పన కుటుంబ రావు, ఎల్వి ప్రసాద్, వంగపండు బ్రహ్మజి, కందిపల్లి సూర్యనారాయణ, నర్ని రామారావు తదితరులు పాల్గొన్నారు.




**ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** శుక్రవారం టైలర్ డే సందర్భంగా ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లోని శ్రీ విజయలక్ష్మి లేడీస్ టైలర్స్ డి. విజయలక్ష్మి, కుమారి, ఎస్. విజయశాంతి లను సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఎం. దీవెన మాట్లాడుతూ ధరించిన వస్త్రం మనిషి యొక్క హుందాతనాన్ని తెలుపుతుందని ఎంత ఖరీదైన వస్త్రమైన. అందమైన డ్రెస్ గా మారుతుందంటే అది టైలర్స్ ల పుణ్యమే అని తెలిపారు. ఈ కార్యక్రమం రిటైర్డ్ టీచర్ పొట్లూరి రమాదేవి, అసోసియేషన్ సెక్రటరీ వి. ప్రతిమ, ట్రజరర్ ఎం. కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

**ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** స్థానిక డి.వి.ఎస్. కాంప్లెక్స్ పీటర్ ఇంగ్లాండ్ షోరూమ్ లో టైలర్స్ డే సందర్భంగా గుడివాడ టైలరింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రసూల్ బేగ్, సెక్రటరీ జన్ను శ్రీనివాస్, ట్రెజరర్ ఎం మంగరాజుల సమక్షంలో సీనియర్ టైలర్స్ జన్ను శ్రీనివాస్ మరియు పల్లె వెంకట రమేష్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, ట్రెజరర్ సిహెచ్ మోహన్ రావు, జిల్లా డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, జిల్లా సెక్రెటరీ చిన్నం గంగాధర్ రావు, డిఆర్బీ ప్రసాద్, ఘంటా చంద్రశేఖర్, వేణుబాబు, దండమూడి సీతారామస్వామి లు పాల్గొన్నారు.

**శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో.. :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లంకపల్లి లాజరు, సెక్రటరీ జన్ను శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ పడాలి నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరి సాంబశివరావు, మహిళా ప్రచార కార్యదర్శి సీతాల కనకదుర్గ, షేక్ రిజ్వీన్, జాయింట్ సెక్రెటరీ బత్తుల ప్రసాద్, పలే వెంకట రమేష్, ఎస్ కే ఇస్మాయిల్, మల్లీ బోయిన వీర మోహన్ రావు, చొప్పర లక్ష్మీ, కోల పద్మ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసంశెట్టి అజయ్ కుమార్, అత్తులూరి బాలాజీ, కంతేటి హరిబాబు, నల్లం శ్రీనివాసరావు, జాజుల తాతారావు, గుమ్మాల కృష్ణమోహన్ లు పాల్గొన్నారు.

**లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో.. :** లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో టైలర్స్ డే సందర్భంగా ప్రగతి సభ్యులైన ప్రియా టైలర్ నాగేంద్ర, ఎస్.కె. జానీ లను సన్మాని ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లారి శేషగిరిరా వు, సెక్రెటరీ అనే నవీన్, ఆర్.సి. యు. రాంబాబు, రామదేని వేణు బాబు, వై విజయ భాస్కర్, పామర్తి కేశవ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

●11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం



**గుడివాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని గౌరవ పదకొండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ జి. సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టులో పీపీలు, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ల్లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు డబ్బుతో పాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. న్యాయవాదులు సైతం ప్రజల్లో అవగాహన కల్పించి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కేసులు పరిష్కరించు కొనేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ క్రమంలో నేషనల్ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. వాసుదేవ్, గౌరవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గాయత్రి మరియు గుడివాడ డిఎస్పీ వి. ధీరజ్ వినీల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి పాఠశాలలో స్వర్గీయ ఏఎన్ఆర్ విగ్రహావిష్కరణ



**గుడివాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక విశ్వభారతి పాఠ శాల లో స్వర్గీయ ఏఎన్ఆర్ విగ్రహావిష్కరణ చేశారు. ఇందులో అక్కినేని కుటుంబ సభ్యులు.. నాగసుశీల, సినీనటులు సుమంత్, సుప్రియ లు పాల్గొనగా.. కుమార్తె నాగ సుశీల ఏఎన్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమంత్ మాట్లాడుతూ గుడివాడతో అక్కినేనికి ఎనలేని అనుబంధం ఉందన్నారు. ఈ క్రమంలో గుడివాడలో జరిగిన ఏఎన్ఆర్ విగ్రహవిష్కరణలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ముఖ్యంగా విశ్వభారతి శ్రీమన్నారా యణతో.. అక్కినేనికి ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, విశ్వ భారతి చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకియం గా తనదైన శైలిలో దూసుకెళ్తున్న" జనసేన" సైనికుడు బాడిశ మురళీకృష్ణ....



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** విద్యావంతుడు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా తనదైన శైలి లో రాజకియం గా ముందుకు దూసుకెళ్తున్నారు వారు.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్తూ జగ్గయ్యపేట నియోజకవర్గం లో "జనసేన "పార్టీ ఉనికిని చాటుతూ పవన్ కళ్యాణ్ నే నమ్ముకొని ప్రయాణం చేస్తున్నారు వారు. వారే జన సైనికుడు"బాడిశ మురళీ కృష్ణ. ఎన్నో రాజకీయా ఒడిదుడుకలను తట్టుకుంటూ ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గాను మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ "జనసేన "పార్టీ సమన్వయ కర్త గాను బాధ్యతలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు,అదే విధంగా 2024 సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గం లో ఎన్ డి ఏ కూటమి బలపరచిన శ్రీరామ్ రాజగోపాల్,తాతయ్య, గెలుపుకు అహర్నిశలు కష్టపడి,తాతయ్య గెలుపు కు కారణమయ్యారు,జూన్ లోగ కూటమి ప్రభుత్వం నాల్గొవ విడత నామినేటెడ్ పోస్టులు విడుదల చేస్తానని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ప్రకటించారు, నల్గొవ విడతలో ప్రకటించే నామినేటెడ్ పోస్టులలో జనసేన పార్టీ కి నియోజకవర్గం లో ప్రధమ స్థానం ఉంటుంది కనుక "జనసేన "పార్టీ సైనికుడు బాడిశ మురళీకృష్ణ ఉంటారని జగ్గయ్యపేట నియోజకవర్గం లో విశ్వాస నీయ సమాచారం.

## మిర్చి రైతులతో పంట పొలాలను పరిశీలించిన వైసిపి నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మిర్చి పంటకు కు కనీసం క్వింటాకు 20 వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని జగ్గయ్యపేట నియోజకవర్గం వై సీపీ పార్టీ ఇన్ చార్జి తన్నీరు నాగేశ్వర రావు ప్రభుత్వ ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేరు తెగుళ్ళ, పంట నల్లి వచ్చి మిర్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50,000-/- నష్టపరిహారం (క్రాఫ్ ఇన్సూరెన్స్) అందజేయాలి అని శుక్రవారం పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో మిర్చి రైతులతో కలిసి మిర్చికి వేరు తెగులు కుళ్ళు సోకిన పంట పొలాలను మరియు మిర్చి కల్లాలను పర్యటించిన్నారు, మిర్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వ రైతులను మోసం చేసింది అని మిర్చి క్వింటాకు రూ.20000 అంది తేనే రైతుకి గిట్టుబాటు ధర అందినట్లు అని మిర్చి ప్రస్తుతం మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర సాధించినట్టు గొప్పగా చెప్పుతున్నా కూటమి ప్రభుత్వం ఎకరకు సగటు 20 క్వింటాలకు, క్వింటాకు రూ.20,000 చెల్లించాలి.మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకే ఉందన్నారు. అయితే రైతులకు గిట్టుబాటయ్యేలా రూ.11,781 ధర కల్పిస్తున్నామని ప్రభుత్వం పేర్కొనడం శోచనీయమన్నారు. మిర్చి రైతులను పూర్తిగా ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. అమరావతి, ఢిల్లీలో రెండు గోడల మధ్య కూర్చుని ధర నిర్ణయించటం బాధాకరమన్నారు. ఈ-క్రాప్ ఆధారంగా పంట విస్తీర్ణాన్ని పరిశీలించి క్వింటాకు రూ.20 వేల చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మిర్చి రైతుల పక్షాన నిలిచి పోరాడుతున్నారని గుర్తు చేశారు. రైతులను ఆదుకోకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు,రాష్ట్ర ఎస్ సి విభాగం కార్యదర్శి కన్న మాల శా మ్యూల్,మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, మక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కనగాల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు పిడికిలి కోటేశ్వరరావు, ఉన్నం శ్రీనివాస్ రావు, రైతు నాయకులు లగడపాటి సురేష్, నీటి సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి జనార్ధన్ రావు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలూరి నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ తాలూరి నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ ధారావత్ వెంకటరమణ, లగడపాటి కృష్ణారావు, ఇంజమ్ రవి, ఏలూరు సత్యనారాయణ, కురివెళ్ల రాయప్ప, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లపాటి నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారావత్ మహేష్, దైయద కృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ లగడపాటి మోహన్ రావు, కొంకి వేణు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె పాషా సాహెబ్, దాములూరి శ్రీనివాసరావు, , పట్టణ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, నల్లబోతుల వెంకటేష్, మల్లెబోయిన సైదులు, గజం నాగేంద్ర, బొజ్జా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే ఉత్సవాలు జరిపిన శ్రీ సిద్ధార్ధ



**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని శ్రీ సిద్ధార్ధ విద్యాసంస్థలలో సైన్స్ డే ప్రారంభోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడ మోహనరావు డైరెక్టర్లు శ్రీ హర్ష దీప్తి, ప్రిన్సిపాల్ రమణకుమార్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా స్వామి వారి రథోత్సవం



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక కృత్తివెన్ను గ్రామంలో గుడిదిబ్బనందు కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మూడవరోజు సాయంత్రం అంగరంగ వైభవంగా మేళ తాళాలతో వేదమంత్రాలతో వేలాదిమంది భక్తుల శివ నామస్మరణతో స్వామివారి రథోత్సవ ఊరేగింపును నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించి భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేసి కార్యక్రమాలు అన్నిటిని దిగ్విజయంగా విజయవంతం చేసినట్లు సింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు

## రేమల్లె జడ్పీహెచ్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె హై స్కూల్ నందు సర్ సివి రామన్ జయంతి వేడుకలు, మరియు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు నన్నేపాముల లూథరపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా లోదర్పాల్ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విజ్ఞాన శాస్త్రం నేటి మానవ మనుగడకు ఎంత దోహదం చేసిందని లోదర్పాల్ విద్యార్థులకు వివరించారు. పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు వివిధ శాస్త్రవేత్తల చిత్రపటాలతో విజ్ఞాన శాస్త్రానికి విశేష సేవలు అందించిన శాస్త్రవేత్తల సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి దారపురెడ్డి భాస్కర రావు తెలిపారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పరస రాజేష్ మాట్లాడుతూ సైన్స్ అంటే ఆదిమానవుడు నుంచి ఆధునిక మానవుడు వరకు మనిషి సాధించిన అభివృద్ధిని విజ్ఞాన శాస్త్రం అని నేటి ఆధునిక కాలంలో విద్యార్థులు ప్రశ్నించడం ద్వారానే ఉన్నత స్థితికి ఎదుగుతారని ప్రతి ఒక్కరు సైన్స్ విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బందుచోడి రాజశేఖర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న మొక్కలు, జంతువులు, పర్యావరణం మానవుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవ ఎనలేనిదని, లూయిా పాశ్చర్, డార్విన్ న్యూటన్, విలియం హార్వే, సలీం అలీ ఎల్లాప్రగడ సుబ్బారావు తదితరులు జీవిత చరిత్రలు అందరూ చదవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు వెలమర్తి రవిబాబు, జవాది పద్మ, కె.వి కుమారి, ఎన్ సువార్చాలా దేవి, డి సునీత టీవీ శ్రీలక్ష్మి, డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలు జారి, బావి లో పడిన వ్యక్తి మృతి



**కంచికచర్ల, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ప్రమాదవశాత్తు కాలు జరి బావిలో పడిన వ్యక్తి మృతిచెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో శుక్రవారం జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన తలమాల సుధీర్ కుమార్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది వెలికి తేశారు. ఈ విషయమై స్థానిక పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## రెడీమేడ్ వ్యవస్థతో టైలర్ లకు ఆర్థిక పరిస్తితి : అగ్బర్ బాబా



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** రోజురోజుకు టైలరింగ్ వ్యవస్థ దెబ్బతింటుందని వారిని ఆదుకోవలసిన అవశ్యకత ప్రభుత్వం పై ఎంతైనా శ్రీ హనుమాన్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అగ్బర్ బాబా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో టైలర్స్ డే జెండాను బాబా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తుల వ్యవస్థ పెరిగిపోవడంతో టైలర్ కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడ్డాయన్నారు. ప్రభుత్వం టైలర్ లకు ప్రత్యేకంగా ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. అనంతరం టైలర్లు హనుమాన్ జంక్షన్ లోని నాలుగు ప్రధాన రహదారుల్లో రాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ దుట్టా రామచంద్రరావు హాస్పటల్ లోని రోగులకు ఫ్రూట్స్, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొమ్మూరు సాంబశివరావు, రెడ్డి లత, ప్రెసిడెంట్ రెడ్డి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ తాడి శ్రీనివాసరావు, సెక్రెటరీ చిట్రా రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుని కలసిన వేదవ్యాస్



**పెడన,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ శుక్రవారం నాడు కలిశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలసి గురువారం జరిగిన శాసనమండలి ఎన్నికల గురించి వివరించారు. వ్యాస్ పరిశీలకునిగా వెళ్లిన తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల వోటింగ్ సరళి గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పరిస్థితి గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని విషయాలపై కూడా చర్చ జరిగింది.

## ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమ ల్లో ఉమ్మడి పార్టీల నాయకులు




**కృత్తివెన్ను, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కృత్తివెన్ను గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు కూనసాని కృష్ణ వేణి జ్ఞాపకార్థం ఆమె తనయుడు కూనసాని నాగబాబు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదే రీతిగా బాడిగ రామకృష్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మరియు జనసేన నాయకులు పిన్నింటి రాంబాబు ఆధ్వర్యంలో భక్తులందరికీ మూడు రోజులపాటు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు

## NOTICE

**IN THE COURT OF THE II ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION) :: VIJAYAWADA**
**E.A.No.78/2024 in E.P.No.89/2023 in O.S.No. 93/1998**

Between:
Kilaru Sri Durga...
----Petitioner/Claimant
And
Panuganti Venkata Sai Durga @Laila (D.Hr) & Others...
----Respondents

To,
R-24:Poojyam Jagannadha Rao,
S/o. Satya Narayana,
R/o. Jagannadhapuram Post,
Kankipadu Mandal, Krishna Dt.

పై నెంబరు ఇ.పి.లో E.A.No.78/2024 క్లెయిమ్ పిటీషనులో 24వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.28-03-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

**వాయిదా తేది:28-03-2025**

**కె.వి.రఘునాథ్**
**పిటీషనరు/క్లైమెంటు తరపు న్యాయవాది,**
**గుంటూరు, సెల్: 9849113545**

# జిల్లాలో 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు విడుదల

- **పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా సమన్వయంతో పనిచేయండి**
- **క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** జిల్లాలో మార్చి 1వ తేదీన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. శనివారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. రెండో తేదీ ఆదివారం కావున పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మూడో తేదీ నాటికి 100 శాతం పూర్తిచేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా యాప్‌లో చేసిన ఏర్పాట్లపై సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను తెలియజేయాలని, అదేవిధంగా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం - పొన్నవరం

**వీరుల్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా**

**టెండరు ప్రటన**

**తేదీ : 31-01-2022**

ఎన్టీఆర్ జిల్లా, వీరుల్లపాడు మండలం, పొన్నవరం గ్రామ పంయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్ పద్ధతి పై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు) సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది.11-03-2025 ఉదయం 11.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రరోజు మద్యాహ్నాం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు తెరవబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని పేరు | వ్యక్తుల సంఖ్య | టెండరు ధరావత్తు మొత్తం |
|---|---|---|---|
| 1. | ఎలక్ట్రిషన్ - వీధి దీపములు రిపేరు చేయుట | 1 | రు.500/- |
| 2. | ట్యాంక్ ఆపరేటర్ - మంచినీటి సరఫరా | 2 | రు.1000/- |

గమనిక :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుట, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడదు.

**(సం) శ్రీమతి పోడగిరి రాజశ్రీ**
**సర్పంచ్**
**పొన్నవరం గ్రామ పంచాయతీ**

**(సం) టి.వీరభద్రరావు**
**పంచాయతీ కార్యదర్శి,**
**పొన్నవరం గ్రామ పంచాయతీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం - అంబాపురం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం.నిల్/2025** **తేది.01.03.2025.**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయతీ నందు ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ పనులు ఏజెన్సీ పద్ధతిపై నిర్వహించుటకు గాను ది.10-03-2025 ఉదయం 11.30 గంటలకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరాలు మరియు టెండర్ షరతుల కొరకు గ్రామ పంచాయితీ కార్యాలయం పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరములు | | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | కాంట్రాక్టు లేబరు ప్రజారోగ్య పనులు నిర్వహించుటకు | 24 | | |
| 2. | కాంట్రాక్టు లేబరు ట్యాంకు వాచర్ పనులు నిర్వహించుటకు | 01 | ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.15,000/- |
| 3. | కాంట్రాక్టు లేబరు ఎలక్ట్రికల్ పనులు నిర్వహించుటకు | 01 | | |
| 4. | కాంట్రాక్టు లేబరు డ్రైవర్ (ట్రాక్టర్ మరియు ఆటో నడుపుటకు) | 03 | | |
| 5. | కాంట్రాక్టు లేబరు కంప్యూటర్ ఆపరేటర్ | 01 | | |
| 6. | గ్రామ పంచాయితీకి కావలసిన క్రింది తెలపిన వస్తు సామాగ్రి 1.మంచినీటి సరఫరా సామాగ్రి 2. స్టేషనరి 3. వీధి దీపములు, విడి భాగములు 4.ప్రజారోగ్యం | | ది.01-04-2025 నుండి 31-03-2026 | రూ.5000/- |

నోట్ :- కాంట్రాక్టు లేబరు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గత అనుభవం కలిగినవారికి ప్రాధ్యానత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధులను బట్టి పేమెంట్లు చెల్లించబడును.

**సం/- గండికోట సీతయ్య**
**సర్పంచ్**
**అంబాపురం గ్రామ పంచాయతీ**

**సం/- దేవరపల్లి శ్రీనివాసరావు**
**కార్యదర్శి**
**అంబాపురం గ్రామ పంచాయతీ**

# నలందాలో విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్





**కంకిపాడు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలోని నలంద విద్యానికేతన్ వసంత్ క్యాంపస్ లో శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జువాలజీ లెక్చరర్ వి సత్యనారాయణ, సి ఏ సి గా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి ఎగ్జిబిషన్ స్టాల్స్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగలక్ష్మి మాట్లాడుతూ చరిత్రలో గర్వించదగిన సైంటిస్ట్ సివి రామన్ ఆయన సైన్స్ రంగంలోని మొదటి నోబుల్ బహుమతి గెలుచుకున్న తొలి భారతీయుడిగా ప్రసిద్ధిగాంచారు. ఆ మహనీయుడుని ప్రతి ఒక్కరు పూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు తయారుచేసిన చార్జర్ పవర్ మొబైల్ చార్జర్, సాటిలైట్ ఫ్యాన్స్, సోలార్ సిస్టం, ఫార్మర్ హెల్పర్, తదితరు పరికరాలు ఆకట్టుకున్నాయి. నలంద విద్యాసంస్థల అధినేత విజయ్ బాబు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ జట్టు విజేయతగా ఆగిరిపల్లి టీం



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** కార్తీక, లైఫ్ సేవా సంఘాల వారు కృష్ణాజిల్లా స్థాయిలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో 23 జట్లు పాల్గొనగా ఆగిరిపల్లి జడ్పీ హైస్కూల్ టీం విజేతలుగా నిలిచారు. విద్యార్థులకు సంఘ నేతలు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఎల్ గోపీచంద్ ( కెప్టెన్ ),ఎం ప్రహర్ష ,ఆర్ విజయ్ బాబు, సిహెచ్ అభిలాష్ మరియు నాగరోహితులను వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల పిడి లైన ఎన్ శివ నాగేంద్రరావు, సుగుణ రావు, ఉమామహేశ్వరి గార్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి పుష్పలత ఘనంగా అభినందించారు. పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - ఆత్కూరు

**టెండరు ప్రకటన**

**తేది : 01-03-2025.**

యన్.టి.ఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, ఆత్కూరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (అనగా ది.01.04.2025 నుండి 31.03.2026 వరకు) సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 10-03-2025 గురువారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | రక్షిత మంచినీటి సరఫరా (1) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.500/- |
| 2) | వీధి లైట్ల రిపేరు (1) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.500/- |

నోట్ :-
1. గతములో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడున.

**సం/-శ్రీమతి పి.జయనాగవీణ**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ, ఆత్కూరు**

**సం/- జి.శ్యామ్ సుందర్**
**కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ, ఆత్కూరు**

# అప్పన వీడు జడ్పీ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు







**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన వీడు హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయిని తోట పుష్పవతి అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రానికి విశేష సేవలు చేసిన, తొలిసైన్స్ నోబెల్ బహుమతి విజేత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు పుష్పావతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి పరిశీలన దృక్పథాన్ని, ప్రశ్నించడ%శీ% అలవర్చుకోవాలని అలాగే శాస్త్రవేత్తల జీవిత విశేషాలను తెలుసుకోవడం ద్వారా సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. సైన్స్ ఎల్లప్పుడు మారుతూ ఉంటుంది దానికి అనుగుణంగా మనిషి ఆలోచనలు కూడా మార్చుకోవాలని సైన్స్ ఉపాధ్యాయిని ఎం అమరావతి తెలిపారు. కే పరమేశ్వరి మాట్లాడు సర్ సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజున జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం చాలా స్ఫూర్తిదాయకం అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం రవిచంద్ర మోహన్ మాట్లాడుతూ సర్ సివి రామన్ సముద్ర నీలిరంగు యొక్క గుట్టు విప్పారు మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ స్థాపించి విజ్ఞాన శాస్త్రానికి విశేష సేవలు అందించిన సర్ సివి రామన్ ను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు జి లక్ష్మి, విద్యార్థులు చేత వివిధ సైన్స్ రంగవల్లుల పోటీలు,వివిధ సైన్స్ ప్రయోగాల ప్రదర్శన ఏర్పాటు చేశారు.

# కె వి ఆర్ స్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం...



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు సైన్స్ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. నోబుల్ బహుమతి గ్రహీత సివి రామన్ సేవలను, గ్రహాల అమరిక గురించి ప్రధానోపాధ్యాయురాలు కే జలజ, పచ్చల సునీల్ కుమార్ వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు కే జలజ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అతి తక్కువ సమయంలో పిల్లల తయారుచేసిన అగ్నిపర్వతం నమూనా, మంచి ఆహారం చెడు ఆహారం నమూనా, ముద్దా జనని తయారుచేసిన వివిధ శారీరక వ్యవస్థలు ఆకట్టుకున్నాయి. ఎక్కువగా పర్యావరణ కాలుష్యం గురించి పిల్లలు చక్కని ఛార్టుల ద్వారా వివరించడం బాగుంది. సైన్స్ ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, జామా మోహనరావు, సొంగా ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు వేగినేటి రమణ, రాము నాయక్, ప్రభుదాస్, సుబ్బారావు , నాగరాజు , సుబ్రహ్మణ్యస్వామి, భారతి , ఉష , కమల, విద్యార్దులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్చి 3 నుంచి సార్వత్రిక విద్యాపీఠం ఇంటర్ పరీక్షలు

**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మార్చి 3వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీవోఎస్ఎస్) ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 15వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు, విజయవాడలో మొత్తం 17 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

# నూజివీడు త్రివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**నూజివీడు:,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** నూజివీడు త్రివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత మాంత్రికుడు, సర్ సివి రామన్ జయంతి సందర్భంగా భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు జాతీయ సైన్స్ దినోత్సవం రోజున వివిధ అంశాల్లో, ప్రయోగాలతో కూడిన ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతీయుడుగా సి.వి.రామన్ ఎఫెక్ట్ పేరుతో ప్రయోగాన్ని చేసి ప్రపంచ దృష్టి ఆకర్షించిన మహా జ్ఞాని సివి రామన్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాపాటవాలను వెలిగి తీసేందుకు వారు నేర్చుకున్న విజ్ఞానాన్ని, సైన్స్ లో ఉన్న సూత్రాల ఆధారంగా ప్రయోగాలు నిర్వహించి, ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం రోజున ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు పుస్తకాల్లోని పరిజ్ఞానంతో పాటు సైన్స్ ఆధారిత జ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ప్రయోగాలు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన పలు సైన్స్ ఆధారిత ప్రయోగాలను పాఠశాలల్లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తిలకించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రదర్శనల్లో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఆర్సి అమలుకు కేటాయింపులు ఏవి ? : ఎస్ టి యు

**గన్నవరం, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** 2023 జూలై నుంచి అమలు చేయవలసిన పన్నెండవ పిఆర్సి ఇప్పటికి 20 నెలలు ఆలస్యమైనప్పటికీ ఈరోజు అనగా శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పిఆర్సి మరియు ఐఆర్ అమలు కోసం నిధుల కేటాయింపు పై స్పష్టత ఇవ్వలేదని ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్ తెలిపారు. సిపిఎస్ లేదా జిపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే వర్తింపజేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు

# అమరరాజా విద్యాలయం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**తిరుపతి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** రేణిగుంట మండలం అమరరాజా విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అమరరాజా విద్యాలయం కరకంబాడి లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 1928 న సర్ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నాడు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణ అది. ప్రపంచ స్థాయిలో అగ్ర నాయకత్వ స్థాయికి చేర్చడంలో, శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర వెలకట్టలేనిది. జాతీయస్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం, వ్యాప్తి చేయడం ఈ నేషనల్ సైన్స్ డే లక్ష్యాలు అని తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు నిర్వహించిన క్విజ్ లో విద్యార్థులు వారి ప్రతిభను చాటారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**గన్నవరం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ప్రతినిధి: ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కృష్ణాజిల్లా గన్నవరంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూలమాలవేసి టైలర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గసభ్యులు బి వెంకటేశ్వరరావు, మల్లికార్జున, కె కృష్ణయ్య, డి.శ్రీనివాసరావు, బి సుబ్బారావు, బి వెంకట్రావు, రాజా, , నాని, ఏసు, డేవిడ్, డి సి హెచ్ కృష్ణ, పాలయ్య బాబూలాల్, రాము, అన్వార్, ఈశ్వర్, బాండ్స్ వెంకటరమణయ్య, ఈశ్వర్ షాన్ భాష భాష,సర్దార్ చాన్ బాషా, జీలకర్ర శ్రీను, ఆఫీస్, రామచంద్రరావు, వెంకన్న బాబు, రాంబాబు అశోక్, షేక్ బాజీ, మాలాద్రి, చిత్రగోపాల్, బి శ్రీను, ప్రసాద్ డి ఈశ్వరరావు, వెంకట్రావు, తూతాపూర్ వెంకట్రావు, లక్ష్మణ్, మురళి, రవి, శివాజీ, పి వెంకటేశ్వరరావు, రామ్మోహన్ రావు, విజయ్, రసీదు, వెంకటాద్రి , వలీ, భాష బ్రదర్స్, చిరంజీవి, పుల్లారావు, సుబ్రహ్మణ్యం, శ్రీ లక్ష్మి, ఆదిలక్ష్మి, రామలక్ష్మి, విజయలక్ష్మి, రజిని, కుమారి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య టైలర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి



**కోడూరు, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** వృద్ధాప్య టైలర్ లకు బ్రతుకు భారమవుతుందని ప్రభుత్వం వయస్సు మళ్ళిన ట్రైలర్లను గుర్తించి ఆదుకోవాలని కోడూరు మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్ నుంచి వంతెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జర్మనీకి చెందిన "ఇలియాస్ హెూవే" తన భార్య దుస్తుల కోసం పడుతున్న కష్టాన్ని చూసి 1846 లో 11 నెలలు కష్టపడి ఫిబ్రవరి 28న కుట్టు మిషన్ కనిపెట్టాడని కొనియాడారు. అనంతరం కోడూరు గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వద్ద అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188